ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు



పెనుమాకలో పింఛన్ దారు పాముల నాయక్‌కు ఇళ్ల పట్టా అందజేస్తున్న సీఎం చంద్రబాబు


రేపల్లెలో దివ్యాంగురాలికి పింఛన్ అందజేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్, ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీధర్, ఆర్డీవో హేలా షారోన్


అమర్తలూరులో ఆనందబాబు


దేవరపల్లి ఎస్సీ కాలనీలో సాంబశివరావు


కొండమంజులూరు బీసీ కాలనీలో దివ్యాంగుడికి పింఛన్ అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి రవి


స్టువర్టుపురంలో వేగేశన నరేంద్రవర్మ


చీరాలలో కొండయ్య

బాపట్ల జిల్లాలో 94.75 శాతం పంపిణీ

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో బాపట్ల జిల్లా పింఛన్ల పంపిణీలో ముందడుగులో ఉంది. ఆ జిల్లాలో 2,33,102 మంది లబ్ధిదారులు వుండగా వారిలో 1,13,547 మందికి, అంటే 94.75 శాతం మందికి తొలిరోజే ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. లబ్ధిదారులకు ఇవ్వాల్సిన నగదు రూ. 157.11 కోట్లకుగానూ, 148.92 కోట్లు అందజేశారు. మొత్తంగా మూడు జిల్లాల్లో 492.76 కోట్ల రూపాయలు తొలిరోజు అందజేశారు.

వలంటీర్లు.. లేకున్నా..

- సచివాలయ సిబ్బందితోనే పూర్తి స్థాయిలో పింఛన్ల పంపిణీ
- సాయంత్రం 6 గంటలకు 90 శాతం పంపిణీ పూర్తి
- సర్వర్ సమస్య తలెత్తినా వేగం తగ్గకుండా ముందుకు
- తొలిరోజే 469 కోట్ల రూపాయల అందజేత
- చేసి చూపించిన కూటమి ప్రభుత్వం

గుంటూరు, జూలై 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం తొలిరోజు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంది. జిల్లాలోని ప్రతి ఒక్క పింఛనుదారుకు తొలిరోజే పెంచిన పింఛన్లు అందజేయాలన్న టార్గెట్‌ను ప్రభుత్వం దాదాపుగా పూర్తి చేసింది. సోమవారం మధ్యాహ్నం సర్వర్ సమస్య తలెత్తినప్పటికీ పింఛన్ల పంపిణీలో జాప్యం జరగకుండా సచివాలయ సిబ్బంది జాగ్రత్త పడ్డారు. అనుకున్న విధంగా సాయంత్రం ఆరు గంటలకల్లా బాపట్ల గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 90 శాతం మందికి పింఛన్లు అందజేసి తమ సత్తా ఏంటో సచివాలయ ఉద్యోగులు చూపించారు.

● గత ప్రభుత్వ నిర్వాకంతో 33 మంది బలి

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత వలంటీర్లతో పింఛన్లు పంపిణీ చేయరాదని ఎన్నికల కమిషన్ ఆదేశిస్తే, ఆ నెపం ప్రతిపక్షాలపై నెట్టేందుకు గత ప్రభుత్వం కుట్రలు చేసింది. సచివాలయ సిబ్బందితో ఎలాంటి ఇబ్బంది లేకుండా పింఛన్లు పంపిణీ చేయవచ్చని ప్రతిపక్ష టీడీపీ, జనసేన, బీజేపీలు ఎంత మొత్తుకున్నా లబ్ధిదారులను సచివాలయాలకు రప్పించి ఎండలో నిలబెట్టారు. బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. ఫలితంగా ఏప్రిల్ నెలలో 33 మంది వృద్ధులు అన్యాయంగా చనిపోయారు. ఆ నేరాన్ని ప్రతిపక్షాలకు ఆపాదించాలని అప్పటి వైసీపీ ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసింది. కానీ ప్రజలు వాటిని నమ్మలేదు. కూటమి ప్రభుత్వానికే పట్టం కట్టారు. తాము అధికారంలోకి వచ్చాక వలంటీర్ల సహాయం లేకపోయినా పింఛన్లు పంపిణీ చేయొచ్చని కూటమి ప్రభుత్వం చెప్పడమే కాకుండా, చేసి చూపించింది. తొలిరోజు సాయంత్రం 6 గంటలకల్లా రాష్ట్రంలోని 92 శాతం మంది లబ్ధిదారులకు ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు.

● గుంటూరు జిల్లాలో 95.17 శాతం పంపిణీ

విభజిత గుంటూరు జిల్లాలో మొత్తం 2,58,786 మంది పింఛనుదారులు వుండగా వారిలో 95.17 శాతం మందికి, అంటే 2,34,367 మందికి సాయంత్రం 6గంటలలోపు పింఛను అందజేశారు. వారికి రూ.173.29 కోట్లకుగానూ రూ.165.15 కోట్లు అందజేశారు.

● పల్నాడు జిల్లాలో 93.36 శాతం పంపిణీ

పల్నాడు జిల్లా పింఛన్ల పంపిణీలో ఒకడుగు వెనుక ఉంది. సంఖ్యా పరంగా లబ్ధిదారులు ఎక్కువగా ఉండడం, మారుమూల లోతట్టు ప్రాంతాలు ఉండడంతో పింఛను పంపిణీలో కొంత జాప్యం జరిగింది. జిల్లాలో 2,79,975 మందికి గానూ 2,45,847 మందికి పింఛను అందజేశారు. రూ. 190.09 కోట్లకుగానూ రూ. 178.71 కోట్లు లబ్ధిదారులకు అందజేశారు.




మంగళగిరి వేదిక కావడం సంతోషం : లోకేశ్

రాష్ట్ర ప్రభుత్వ తొలి కార్యక్రమానికి మంగళగిరి వేదిక కావడం ఆనందంగా ఉందని మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, ఐటీ శాఖా మంత్రి నారా లోకేశ్ ఆనందం వ్యక్తం చేశారు. పెనుమాకలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 1985 తర్వాత మంగళగిరిలో టీడీపీ గెలవలేదని, 2019లో 5,300 ఓట్ల తేడాతో నేను ఓడిపోయానని, ఐదు సంవత్సరాల్లో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు చేరువయ్యానని ఆయన అన్నారు. పోయినసారి తగ్గిన ఓట్ల సంఖ్యకు పక్కన మరో సున్నా చేర్చి 53,000 ఓట్ల మెజారిటీ ఇస్తారని ఎన్నికలకు ముందే తాను చెప్పానన్నారు. కానీ తాను ఊహించినదానికన్నా 91 వేల ఓట్ల మెజారిటీతో ప్రజలు తనను దీవించారన్నారు. నియోజకవర్గంలో చాలా సమస్యలు వున్నాయి. రోడ్లు, డ్రెయినేజీల సమస్యలు ఉన్నాయని, మూడు నాలుగు దశాబ్దాలుగా కొండపోరంబోకులో ఇళ్లు కట్టుకుని నివాసం వుంటున్న ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాల్సి వుందని చెప్పారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారం కావాలని సీఎంను లోకేశ్ కోరారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం తన నియోజకవర్గం మంగళగిరిలో తీసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తామంతా చంద్రబాబు వెంటే వుంటామని, అమరావతి నిర్మాణం, సీడ్ యాక్సిస్ రోడ్డు అభివృద్ధిలో తామంతా బాబు తోడుంటామని చెప్పారు. అమరావతి నిర్మాణంలో భాగస్వాములవుతామని నియోజకవర్గ ప్రజల తరుపున ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, తాడికొండ మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, జనసేన నేత చిల్లపల్లి శ్రీనివాసరావు, టీడీపీ నేతలు తమ్మిశెట్టి జానకీదేవి, నందం అబద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

- అధికారంలోకి వచ్చిన 26 రోజుల్లో హామీ అమలు
- 'పింఛన్ తీసుకు వచ్చింది అన్న ఎన్టీఆర్
- పెంచిన పింఛన్లలో నా వాటానే ఎక్కువ
- రూ. 4 వేలల్లో నా వాటా పెంపు అక్షరాలా రూ. 2,840
- వలంటీర్లు వద్దన్నారని 33 మందిని బలి తీసుకున్న గత ప్రభుత్వం
- సచివాలయ సిబ్బందితోనే పంపిణీ చేయగలమని నిరూపిస్తాం
- మేం మీకు సేవకులమే.. పెత్తందారులం కాదు
- ఒక్క జిల్లాలో రూ. 111 కోట్లు పింఛను ఇచ్చిన ఘనత ఎన్డీఏదే !
- రాష్ట్రంలో ప్రతి 9 మందిలో ఒకరికి పింఛను
- పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

పేదింట.. పింఛన్ పండుగ


పాములు నాయక్ ఇంట్లో టీ తాగుతున్న సీఎం చంద్రబాబు

పెనుమాకలో పంపిణీ ప్రారంభించిన సీఎం చంద్రబాబు

గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి టౌన్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): 'పెన్షన్ పండుగకు నేనొచ్చా. అధికారంలోకి వచ్చిన 26 రోజుల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛను పెంచి మీకు అందించడానికి వచ్చా. అదే ప్రజా సంక్షేమం పట్ల టీడీపీ, ఎన్డీయేకు వున్న చిత్తశుద్ధి. రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మందికి ఒక్క నెలలో 4,408 కోట్ల రూపాయలు పింఛన్ల ద్వారా అందిస్తున్నాం. అదే ఏడాదికైతే రూ.33,100 కోట్లు, ఐదేళ్లకు రూ. లక్షా 65వేల 500 కోట్ల రూపాయలు పేదలకు ఎన్డీయే ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ అందించబోతోంది. రాష్ట్రంలో ప్రతి 9 మందిలో ఒకరికి పింఛన్లు అందిస్తున్నా. నాకు ఇంత కంటే ఆనందమైన రోజు ఇంకొకటి లేదు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని అందజేయడం భగవంతుడు నాకిచ్చిన అవకాశంగా భావిస్తున్నా' అంటూ ముఖ్యమంత్రి ఉద్వేగానికి గురయ్యారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఆయన మంగళగిరి నియోజకవర్గం పెనుమాక గ్రామంలో లాంఛనంగా ప్రారంభించారు. పెనుమాక గ్రామంలో అత్యంత పేదరికంలో మగ్గిపోతున్న గిరి జన కుటుంబం వద్దకు వెళ్లి సోమవారం ఉదయం ఆరున్నర గంటలకల్లా ఇంటి పెద్ద బనావత్ పాములు నాయక్‌కు వృద్ధాప్య పింఛను, ఆయన భార్య సీతకు సీఆర్డీఏ పింఛను, వితంతువైన ఆయన కూతురు సాయికి వితంతు పింఛను ఆయన చేతుల మీదుగా అందించారు. వారి కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇల్లులేని వారికి ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యతను తీసుకున్నారు. ఏడాదిలోపు ఇల్లు కట్టించి ఇస్తానని వారికి హామీ ఇచ్చి, బాధ్యతను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి అప్పగించారు. అనంతరం అక్కడే వారు ఇచ్చిన టీ తాగారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 'మీ అందరి దయ, ఆశీస్సులతో నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఎన్నికై మొట్టమొదటి కార్యక్రమాన్ని మంగళగిరి నియోజకవర్గంలో చేపట్టా. రాష్ట్రంలోనే మూడో అత్యధిక మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గంలో మిమ్మల్ని గౌరవించడానికి, మీకు సేవ చేయడానికే పెనుమాకలో ఈ కార్యక్రమం తీసు కున్నా. మంగళగిరిలాంటి నియోజకవర్గంలో 92 వేల మెజారిటీ రావడమంటే మామూలు విషయం కాదు. అందుకు కారణం ఐదేళ్ల పీడకల! రాష్ట్రాన్ని పట్టి పీడించిన వైనం, కనీసం ఇలా కూర్చుని ప్రశాంతంగా మాట్లాడుకునే పరిస్థితి లేదు. ప్రశాంతంగా పడుకునే పరిస్థితి లేదు. పోలీసులు గోడ దూకి నా ఇంటికి కూడా వచ్చే పరిస్థితి నెలకొంది. అలాంటి భయంకర వాతావ రణంలో ఐదేళ్లు బతికాం. ఇప్పుడు అంతా మారిపోయిం ది. ప్రజా ప్రభుత్వం వచ్చింది. ప్రజల కోసం మేమంతా కష్టపడతాం. సంపద సృష్టిస్తాం. ఆ సంపదను పేదలకు అందజేస్తాం. పేదరికం లేని సమాజాన్ని సృష్టించి మా నిజాయితీని నిరూపించుకుంటాం' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. తాను ఎప్పుడూ సేవకుడినేనని, తమ ప్రభుత్వంలో అందరూ ప్రజలకు సేవే చేస్తారని, తామెవ్వరూ పెత్తందారులం కాదని, మీ వద్దకు వచ్చి రచ్చబండ మీద కూర్చుని మీలో ఒకరిగా మీ సమస్యలు విని పరిష్కరించేందుకు కృషి చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇందులో ఏ ఒక్కరికీ మినహాయింపు లేదని మంత్రులైన నారా లోకేశ్, శ్రీనివాసరావులను హెచ్చరించారు.

● పింఛను పెంపులో మూడొంతులు నా వాటానే!

మొట్ట మొదటగా పింఛన్లు ఇచ్చింది అన్న ఎన్టీఆర్. ఆ రోజుల్లోనే రూ. 35 పింఛను ఇచ్చారు. 94- 95లో దాన్ని నేను 75 రూపాయలకు పెంచాను. ఆ తరువాత 2014 నాటికి ఆ 75 రూపాయలు 200 రూ పాయలకు పెంచారు. 2014లో నేను అధికారంలోకి వస్తూనే రూ. 200 పింఛనును రూ. 1000కి పెంచాను. ఆ తరువాత మళ్లీ దాన్ని రూ. 2వేలకు పెంచాను. ఇప్పు డు రూ. 3 వేల పింఛనును 4వేలకు పెంచాను. మొత్తం గా రూ. 4000 పింఛనులో తాను పెంచిన వాటా 2,840 రూపాయలు. పింఛన్ల పెంపు ద్వారా పేదలను ఆదుకోవడంలో తామెప్పుడూ ముందుం టామని చంద్రబాబు చెప్పారు. దివ్యాంగులకు రూ. 6వేలు, తలసీమియా, కిడ్నీ, లివర్, గుండె మార్పిడి బాధితులకు రూ. 10వేలు, సీరియస్ డయాలసిస్, మంచంపట్టినవారికి రూ. 15వేలు పింఛను ఇస్తున్నామన్నారు.

అత్యాచారం చేస్తే అదే ఆఖరిరోజు..

సభికులతో చర్చ నేపథ్యంలో చంద్రబాబు మహిళలకు ధైర్యం కల్పించారు. బాపట్ల జిల్లా ఈపూరుపాలెంలో జరిగిన అత్యాచార ఘటన ప్రస్తావనకు వచ్చిన సందర్భంగా ఆయన మదాంధకారులకు తీవ్ర హెచ్చరికలు చేశారు. 'రాష్ట్రంలో అందరికీ హెచ్చరిక చేస్తున్నా.. ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వచ్చి మదాందకారంతో విచ్చలవిడిగా ప్రవర్తిస్తే వదిలిపెట్టను. ఎవడైనా అత్యాచారం చేస్తే అదే వాళ్లకు ఆఖరి రోజు అవుతుందని హెచ్చరిస్తున్నా. ప్రభుత్వంతో తమాషాలు ఆడొద్దు. యాంటి సోషల్ ఎలిమెంట్ ఎవరైనా సరే నిర్మొహమాటంగా అణచివేస్తా. మర్యాదగా ఇప్పటి వరకూ చెప్పా. ఎవరైనా కైపెక్కి, లేదా గంజాయి తాగేసి, మద్యం తాగేసి ఇష్టానుసారం చేస్తే తీవ్ర పరిణామాలు వుంటాయి. నాకు అన్యాయం జరిగిందని ఒక ఆడబిడ్డ నా దగ్గరకు వచ్చిందంటే ఎవ్వరినీ వదిలిపెట్టను. అది స్వయంగా మీరే చూస్తారు. మహిళల్లో ధైర్యం కల్పించడం కోసమే దళిత మహిళ అయిన వంగలపూడి అనితను హోం మంత్రిగా చేశానని చెప్పారు.



పెనుమాకలో ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు, హాజరైన ప్రజలు

ఉదయం నుంచే పండగలా..

బాపట్ల, జూలై 1(ఆంధ్రజ్యోతి): బాపట్ల జిల్లాలో సచివాలయ ఉద్యోగులతో కలిసి టీడీపీ నేతలు ఉదయంనుంచే పింఛన్ పంపిణీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. బాపట్ల రూరల్‌లో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పింఛన్ పంపిణీలో పాల్గొనగా, వేమూరు మండల పరిధిలోని జంపని గ్రామంలోని ఎస్సీకాలనీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు పాల్గొన్నారు. దేవరపల్లి ఎస్సీకాలనీలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పింఛన్ పంపిణీలో పాల్గొన్నారు.చీరాలలో ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య అధికారులతో కలిసి లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఉదయం నుంచే రేపల్లె నియోజకవర్గ పరిధిలోని పలు చోట్ల లబ్ధిదారులకు పింఛన్ పంపిణీలో పాల్గొన్నారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ చామకూరి శ్రీధర్‌తో కలిసి లబ్ధిదారులకు మంత్రి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేశామని, పంపిణీలో అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ ఉద్యోగుల చేత పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. రూ.7,000లు పింఛన్ అందుకున్న వృద్ధుల ముఖాల్లో ఇంటి పెద్దకొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబును చూసుకుంటున్న ఆనందం కనబడుతుందని అనగాని అన్నారు. జిల్లాకు చెందిన మరో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం సాయంత్రం పంగులూరు, కొరిశపాడు మండలాల పరిధిలో పలు చోట్ల పింఛన్ పంపిణీలో పాల్గొన్నారు.


తెనాలిలో పింఛన్ అందుకున్న వృద్ధురాలు




తెనాలి: కవెవరంలో దివ్యాంగుడికి పింఛన్ అందజేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్


పింఛన్ అందుకుని ఆనందం వ్యక్తం చేస్తున్న మహిళలు


పింఛన్ అందుకున్న ఆనందంలో వృద్ధురాలు

అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి : మంత్రి అనగాని


స్టాప్ డయేరియా ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, జూలై 1: వర్షాకాలం సమీపిస్తుండటంతో గ్రామాల్లో పర్యావరణం పరిశుభ్రంగా ఉంచే విధంగా దోమలు వృద్ధి చెందకుండా అంటువ్యాదులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సోమవారం పట్టణంలోని 13వవార్డులో స్టాప్ డయేరియా ర్యాలీకి జెండా ఊపి అనగాని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆరోగ్యశాఖ జారీచేసిన సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి అతిసార వ్యాధి ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. 0 నుంచి 5 సంవత్సరాల పిల్లలను సందర్శించి ప్రతి ఇంటికి రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు 14రోజులకు సరిపడా జింక్ ట్యాబ్లెట్లను పంపిణీ చేయాలని సూచించారు. పట్టణ, గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని, అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీవో ఎం.మాణిక్యమ్మ, సూపర్‌వైజర్ కె.శివజ్యోతి, సింగం వాణిశ్రీ, డాక్టర్లు రమేష్, ప్రసాద్, అబ్దుల్ రహమాన్ పాల్గొన్నారు.

శింగరకొండలో అనిల్ రావిపూడి పూజలు

అద్దంకి, జూలై 1 : అద్దంకి పట్టణంతో పాటు శింగరకొండతో చిన్నతనం నుంచి విడదీయరాని అనుబంధం ఉందని సినీ దర్శకుడు అనిల్ రావిపూడి అన్నారు. విక్టరీ వెంకటేష్‌తో ఈ నెల 3వ తేదీన సినిమా షూటింగ్ ప్రారంభించనున్న నేపథ్యంలో స్ర్కిప్ట్‌ను సోమవారం ప్రసన్నాంజనేయస్వామి విగ్రహం వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం అనిల్ రావిపూడిని పూజారులు సత్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు అద్దంకిలో చదువుకున్నట్లు చెప్పారు. వెంకటేష్‌తో తీసే ఈ సినిమాలో హీరోయిన్‌లు మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ నటిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు నుంచి నవంబర్ వరకు నాన్‌స్టాప్‌గా షూటింగ్ పూర్తి చేసి సంక్రాంతికి విడుదల చేస్తామన్నారు. సినిమా కథ ఎఫ్2, ఎఫ్3లకు భిన్నంగా క్రైమ్ జోన్ నేపథ్యంలో సాగుతుందన్నారు. చిన్నతనం నుంచి ఏ కార్యక్రమం మొదలు పెట్టాలన్నా ముందు ప్రసన్నాంజనేయ స్వామిని దర్శించుకుంటుంటానని తెలిపారు. కుటుంబసభ్యులు, బంధువులు, మిత్రులతో కలిసి శింగరకొండలో కొద్ది సేపు గడిపారు.


అనిల్ రావిపూడిని సత్కరిస్తున్న పూజారులు

దిక్సూచి DIKSUCHI

ఐఐఎఫ్‌టీలో సర్టిఫికెట్ కోర్సు

ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(ఐఐఎఫ్‌టీ)-'సర్టిఫికెట్ ప్రోగ్రామ్ ఇన్ ఎక్స్‌పోర్ట్ ఇంపోర్ట్ మేనేజ్‌మెంట్'లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. దీని వ్యవధి నాలుగు నెలలు. ఈ ప్రోగ్రామ్‌ను ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. ప్రోగ్రామ్‌లో భాగంగా క్లాస్ రూమ్ తరగతులు, ఆన్‌లైన్ అసెస్‌మెంట్, అసైన్‌మెంట్, ప్రజంటేషన్, ప్రాజెక్ట్ వర్క్‌లు, కేస్ స్టడీస్, క్విజ్ ప్రోగ్రామ్‌లు, ఇంటర్నల్&ఫైనల్ ఎగ్జామినేషన్స్ ఉంటాయి. లెర్నింగ్ వెబ్ పోర్టల్‌కు లైఫ్ టైమ్ యాక్సెస్, కోర్సు మెటీరియల్ ఇస్తారు. ఇండస్ట్రీ లీడర్స్, మిడిల్ లెవెల్ ఎగ్జిక్యూటివ్‌లు, ఆంత్రప్రెన్యూర్స్, ఫ్రెషర్స్‌కు ఈ ప్రోగ్రామ్ ఉపయోగకరంగా ఉంటుంది.

కోర్సు వివరాలు

- వారాంతాల్లో ఉదయం తొమ్మిదిన్నర నుంచి సాయంత్రం అయిదు వరకు క్యాంపస్‌లో తరగతులు నిర్వహిస్తారు. కనీసం 75 శాతం అటెండెన్స్ తప్పనిసరి.
- ఇంటర్నేషనల్ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్ 20 గంటలు, ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆపరేషన్స్ అండ్ ఎక్స్‌పోర్ట్ ఇంపోర్ట్ డాక్యుమెంటేషన్ 30 గంటలు, ఇండియాస్ ఫారిన్ ట్రేడ్ పాలసీ 20 గంటలు, ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫైనాన్స్ 30 గంటలు, కస్టమ్ రెగ్యులేషన్స్ అండ్ ఇంపోర్ట్ ప్రొసీజర్స్ ఆఫ్ ఇండియా 20 గంటలు, ఇంటర్నేషనల్ ట్రేడ్ లాజిస్టిక్స్ 30 గంటలు తరగతులు నిర్వహిస్తారు. ఇంటర్నల్, ఫైనల్ ఎగ్జామ్స్‌ను ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. కనీసం 50 శాతం మార్కులు వస్తేనే సర్టిఫికెట్ ఇస్తారు.

అర్హత

- గుర్తింపు పొందిన కళాశాల నుంచి ఏదేని డిగ్రీ పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

ముఖ్య సమాచారం

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జూలై 20
- **వెబ్‌సైట్:** iift.ac.in

జేఎన్‌టీయూఏలో ఇంటర్నేషనల్ కొలాబరేటివ్ ప్రోగ్రామ్



అనంతపురంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జేఎన్‌టీయూఏ), స్వీడన్‌లోని బ్లీకింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(బీటీహెచ్) ఉమ్మడిగా నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ కొలాబరేటివ్ ప్రోగ్రామ్ (బీటెక్&బీఎస్+ఎంఎస్)లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైంది. ప్రోగ్రామ్ వ్యవధి ఆరేళ్లు. మొదటి మూడేళ్లు జేఎన్‌టీయూఏ-కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో, చివరి మూడేళ్లు బీటీహెచ్‌లో చదవాల్సి ఉంటుంది. నాలుగో ఏడాది అంటే బీటీహెచ్‌లో ఒక సంవత్సరం చదివిన తరవాత ప్రోగ్రామ్‌నుంచి వైదొలగే వీలుంది. వీరికి జేఎన్‌టీయూఏ నుంచి బీటెక్ డిగ్రీ, బీటీహెచ్ నుంచి బీఎస్ డిగ్రీ లభిస్తాయి. మిగిలిన రెండేళ్ల ప్రోగ్రామ్ పూర్తిచేసినవారికి బీటీహెచ్ నుంచి ఎంఎస్ డిగ్రీ లభిస్తుంది. సీఎస్ఈ విభాగంలో 20 సీట్లు, ఈసీఈ విభాగంలో 10 సీట్లు ఉన్నాయి. జేఈఈ మెయిన్ 2024 ర్యాంక్ ద్వారా 50 శాతం సీట్లను; ఏపీ ఈఏపీసెట్ 2024/టీజీ ఈఏపీసెట్ 2024 స్కోర్ ద్వారా మిగిలిన 50 శాతం సీట్లను భర్తీ చేస్తారు. ఈ ప్రోగ్రామ్‌నకు సంబంధించిన అవేర్‌నెస్ సెషన్‌ను జూలై 20న సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహిస్తారు. స్వీడన్‌లో ఎంఎస్ ప్రోగ్రామ్ పూర్తిచేసిన అభ్యర్థులు అక్కడే మరో ఏడాది రెసిడెన్స్ పర్మిట్ పొందవచ్చు. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ఉన్నాయి.

ప్రోగ్రామ్ స్పెషలైజేషన్‌లు

- జేఎన్‌టీయూఏ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో మొదటి మూడేళ్లు బీటెక్(కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్), బీటీహెచ్‌లో నాలుగో ఏడాది బీఎస్(కంప్యూటర్ సైన్స్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్) చదవాల్సి ఉంటుంది.
- బీటీహెచ్‌లో చివరి రెండేళ్ల ఎంఎస్ ప్రోగ్రామ్‌లో సీఎస్ఈ అభ్యర్థులకు కంప్యూటర్ సైన్స్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ స్పెషలైజేషన్‌లు; ఈసీఈ అభ్యర్థులకు మెషిన్ లెర్నింగ్-సెన్సర్స్ అండ్ సిస్టమ్స్ స్పెషలైజేషన్ ఉంటాయి.

అర్హత

- బీఐఈ(ఏపీ)/సీబీఎస్ఈ/ఐసీఎస్ఈ నుంచి మేథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రధాన సబ్జెక్టులుగా ఇంటర్/పన్నెండోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం 70 శాతం మార్కులు తప్పనిసరి. జేఈఈ మెయిన్ 2024/ఏపీ ఈఏపీసెట్ 2024/టీజీ ఈఏపీసెట్ 2024 స్కోర్ ఉండాలి. ఆంగ్ల మాధ్యమంలో చదవని అభ్యర్థులకు ఐఈఎల్‌టీఎస్/టోఫెల్ స్కోర్ ఉండాలి. ఐఈఎల్‌టీఎస్‌లో ప్రతి సెక్షన్‌లో కనీసం 5.5, మొత్తమ్మీద కనీసం 6.5 స్కోర్; టోఫెల్‌లో అయితే 575/90 స్కోర్ ఉండాలి.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** రూ.1500
- **పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ:** జూలై 25
- పూర్తిచేసిన దరఖాస్తును కింది ఈ-మెయిల్‌కు అప్‌లోడ్ చేయాలి.
- **అడ్మిషన్ కౌన్సెలింగ్:** జూలై 29న
- **కౌన్సెలింగ్ వేదిక:** డైరెక్టర్ ఆఫ్ ఫారిన్ అఫైర్స్ అండ్ అలూమ్నీ మ్యాటర్స్ కార్యాలయం, జేఎన్‌టీయూఏ, అనంతపురం.
- **దరఖాస్తు పంపాల్సిన చిరునామా:** రిజిస్ట్రార్, జేఎన్‌టీయూఏ, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515002
- **ఈ-మెయిల్:** indiarelations@bth.se, dfaam@jntua.ac.in
- **వెబ్‌సైట్:** www.jntua.ac.in

ఐఐటీ మద్రాస్‌లో ఎంబీఏ- డిజిటల్ మారిటైమ్ అండ్ సప్లయ్ చైన్

మద్రాస్‌లోని ద ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) ప్రపంచంలోనే తొలిసారిగా వినూత్నమైన కోర్సు 'డిజిటల్ మారిటైమ్ అండ్ సప్లయ్ చైన్'ని అందుబాటులోకి తెచ్చింది. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సముద్ర వాణిజ్యం, సరఫరా వ్యవస్థ యాజమాన్య పద్ధతుల్లో ఎదురయ్యే సంక్లిష్టతలను అధిగమించేందుకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను ఈ కోర్సు ద్వారా పెంపొందించుకోవచ్చు. రెండేళ్ల వ్యవధి గల ఈ కోర్సును ఐఐటీ మద్రాస్‌కి చెందిన డిపార్ట్‌మెంట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, ఓషన్ ఇంజనీరింగ్ రూపొందించాయి. తొలి బ్యాచ్ 2024 సెప్టెంబరులో ప్రారంభం కాబోతుంది.

- **ఎంబీఏ ఇన్ డిజిటల్ మారిటైమ్ అండ్ సప్లయ్ చైన్**

వ్యవధి: రెండేళ్లు.

ప్రోగ్రామ్ వివరాలు: ఐఓటీ, ఏఐ, ఎంఎల్, బ్లాక్ చెయిన్ వంటి డిజిటల్ టెక్నాలజీపై నైపుణ్యాలు సాధిస్తారు. 900 గంటలు క్లాస్ రూమ్ సెషన్స్, ప్రాజెక్ట్ వర్క్ ఉంటాయి. కోర్సుకి మొత్తం 192 క్రెడిట్స్ నిర్దేశించారు. వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కి ఆన్‌లైన్, ఆన్ క్యాంపస్ మాడ్యుల్స్ అందుబాటులో ఉన్నాయి. గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన తరవాత ఐఐటీ మద్రాస్ అలూమ్నీ స్టేటస్ కూడా లభిస్తుంది. అదేవిధంగా ఐఐటీ మద్రాస్ ఇన్‌క్యుబేషన్ అండ్ స్టార్టప్ ప్లాట్‌ఫాం ద్వారా ఉద్యోగావకాశాలు పొందే సౌలభ్యం కూడా ఉంది.

అర్హత: అభ్యర్థులు కనీసం 60 శాతం మార్కులతో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. రెండేళ్ల పూర్తి స్థాయి(ఫుల్ టైం) పని అనుభవం ఉండాలి.

ఎంపిక విధానం: వచ్చిన దరఖాస్తులను పరిశీలించి షార్ట్‌లిస్ట్ చేస్తారు. షార్ట్‌లిస్ట్ చేసిన అభ్యర్థులకు ఆన్‌లైన్ అడ్మిషన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

కోర్సు ఫీజు: రూ.9,00,000. వాయిదాల పద్ధతిలో చెల్లించవచ్చు. అర్హులైన వారికి బ్యాంక్ రుణ సదుపాయం కూడా ఉంటుంది.

వెబ్‌సైట్: https://www.iitm.ac.in/



జాబ్ కార్నర్: హిందుస్థాన్ కాపర్‌లో జూనియర్ మేనేజర్లు

కోల్‌కతాలోని హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్...వివిధ విభాగాల్లో కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టు: జూనియర్ మేనేజర్

ఖాళీలు: 56

విభాగాలు: మైనింగ్, ఎలక్ట్రికల్, కంపెనీ సెక్రటరీ, ఫైనాన్స్, హెచ్ఆర్

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా, బ్యాచిలర్ డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్, పీజీ డిప్లొమా ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

గరిష్ఠ వయోపరిమితి: 2024 జూన్ 1 నాటికి 40 సంవత్సరాలు మించకూడదు

పే స్కేల్: నెలకు రూ.30,000- రూ.1,20,000

ఎంపిక ప్రక్రియ: రాత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన తదితరాల ఆధారంగా.

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: జూలై 21

వెబ్‌సైట్: https://www.hindustancopper.com/

ఎన్‌ఎఫ్ఎస్‌సీలో బీటెక్(ఫైర్ ఇంజనీరింగ్)

నాగ్‌పూర్‌లోని నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజ్(ఎన్ ఎఫ్ఎస్‌సీ)- బీటెక్(ఫైర్ ఇంజనీరింగ్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్ వ్యవధి నాలుగేళ్లు. మొత్తం 60 సీట్లు ఉన్నాయి. జేఈఈ మెయిన్ 2024 ర్యాంక్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్‌ల ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు.

అర్హత వివరాలు: గుర్తింపు పొందిన బోర్డు నుంచి మేథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ/బయోటెక్నాలజీ/బయాలజీ/టెక్నికల్ ఒకేషనల్ సబ్జెక్ట్‌లతో ఇంటర్/పన్నెండో తరగతి/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం 50 శాతం మార్కులు తప్పనిసరి. జేఈఈ మెయిన్ 2024లో అర్హత స్కోర్ ఉండాలి.

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జూలై 2
- **దరఖాస్తుల పరిశీలన:** జూలై 4న
- **అభ్యర్థులకు కాల్ లెటర్స్ పంపిణీ:** జూలై 5న
- **అడ్మిషన్స్ తేదీ:** జూలై 29
- **వెబ్‌సైట్:** https://nfscbtechadmissions. com/

నవ్య | చిత్రజ్యోతి

మాస్ మూమెంట్స్‌తో 'స్టెప్పామార్'



రామ్ పోతినేని ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా సినిమాగా తెరకెక్కుతోన్న 'డబుల్ ఇస్మార్ట్'లో నటిస్తున్నారు. ఇది 2019లో విడుదలై బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌ను అందుకున్న 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్. ఈ సినిమాలో హీరోయిన్‌గా కావ్య థాపర్ నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్, అలీ, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. పూరి కనెక్ట్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మి కౌర్ సినిమాను నిర్మిస్తున్నారు. సినిమా ఆగస్టు 15న విడుదలవుతోంది. ఇటీవలే విడుదలైన ఈ సినిమా టీజర్ అందరికీ మంచి కిక్ ఇచ్చి.. సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. సోమవారం ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ను 'మాస్ సాంగ్ ఆఫ్ ది ఇయర్' అంటూ మేకర్స్ విడుదల చేశారు. 'స్టెప్పామార్' అంటూ సాగే ఈ పాట హై ఎనర్జిటిక్ మాస్ మూమెంట్స్‌తో సాగింది. ఈ పాటకు భాస్కరభట్ల సాహిత్యం అందించగా, అనురాగ్ కులకర్ణి, సాహితీ ఆలపించారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అందించిన ఈ సాంగ్‌కు మణిశర్మ సంగీతం అందించారు.

సూపర్ నేచురల్ థ్రిల్లర్



వైవిధ్యమైన చిత్రాలతో అందరినీ ఆకట్టుకొంటున్న సుధీర్‌బాబు ఓ సూపర్ నేచురల్ మిస్టరీ థ్రిల్లర్‌లో నటించనున్నారు. మన పురాణాలతో అనుసంధానం చేస్తూ ఎన్నో రహస్యాలను వెలికి తీసే కథతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. ఇంతకుముందెన్నడూ రాని డిఫరెంట్ కాన్సెప్ట్‌తో విజువల్ ఎఫెక్ట్స్‌కు ఎంతో ప్రాధాన్యం ఇస్తూ రూపుదిద్దుకొనే ఈ చిత్రానికి వెంట్ కల్యాణ్ దర్శకుడు. 'రుస్తమ్', 'టాయ్‌లెట్', 'ఏక్ ప్రేమ్ కథ', 'ప్యాడ్‌మ్యాన్', 'పరి' వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన ప్రేరణ అరోరా సమర్పణలో ఈ సినిమా రూపుదిద్దుకుంటుంది. ఇందులో సుధీర్ బాబు సరసన బాలీవుడ్ కథానాయిక నటిస్తుంది. ఆమె ఎవరనేది త్వరలో తెలియజేస్తామని దర్శకనిర్మాతలు చెప్పారు. 'కుట్ర, పన్నాగాలతో మంచికి, చెడుకీ మధ్య జరిగే యుద్ధం ఈ చిత్ర ముఖ్యాంశం. పాన్ ఇండియా సినిమాల్లో ఓ మైల్ స్టోన్‌గా ఉంటుంది' అని చెప్పారు దర్శకుడు కల్యాణ్. ఈ సినిమా గురించి సుధీర్‌బాబు మాట్లాడుతూ 'ఈ స్క్రిప్ట్ నచ్చి ఏడాది నుంచి ఈ టీమ్‌తో ట్రావెల్ అవుతున్నాను. డిఫరెంట్ కంటెంట్‌తో రూపొందనున్న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు వస్తుందా అని ఆతృతతో ఎదురుచూస్తున్నాను' అని చెప్పారు. ఆగస్టు 15న ఫస్ట్‌లుక్ విడుదల చేస్తామనీ, సినిమాను శివరాత్రి సందర్భంగా వచ్చే ఏడాది మార్చిలో విడుదల చేస్తామనీ ప్రేరణ అరోరా చెప్పారు.

మిస్ యూనివర్స్‌తో 'క్యాలెండర్' సాంగ్




కమల్ హాసన్ నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ఇది 1996లో రిలీజై బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించిన 'భారతీయుడు' చిత్రానికి సీక్వెల్. టాప్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా, సుభాస్కరన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్, రకుల్‌ప్రీత్ సింగ్, సిద్ధార్థ్, ఎస్.జె.సూర్య, బాబీ సింహా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ పాన్ ఇండియన్ మూవీ 12న విడుదలవుతోంది. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. సోమవారం ఈ సినిమా నుంచి 'క్యాలెండర్' లిరికల్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో దక్షిణాఫ్రికాకు చెందిన మోడల్, 2017 మిస్ యూనివర్స్ డెమి లీ టెబో నటించి.. పాటకే ప్రత్యేకార్షణగా నిలిచారు. ఈ పాటకు చంద్రబోస్ సాహిత్యం అందించగా, శ్రావణ భార్గవి ఆలపించారు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందించారు.

'కోడి బుర్ర' కథ ఏమిటి?



తమిళ హీరో శ్రీరామ్ కొత్త చిత్రం 'కోడి బుర్ర' షూటింగ్ సోమవారం ఉదయం హైదరాబాద్‌లో మొదలైంది. శ్రుతి మీనన్, ఆరుషి హీరోయిన్లుగా నటిస్తున్నారు. శాసనసభ్యుడు మల్‌రెడ్డి రంగారెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేసిన అనంతరం నిర్మాత బెక్కం వేణుగోపాల్ తొలి క్లాప్ ఇచ్చి షూటింగ్ ప్రారంభించారు. అనంతరం దర్శకుడు చంద్రశేఖర్ కానూరి మాట్లాడుతూ 'ఈ సినిమాలో శ్రీరామ్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. హీరోయిన్ శ్రుతి మీనన్ డాక్టర్‌గా నటిస్తోంది. క్రైమ్ థ్రిల్లర్ కథాంశంతో చిత్రం రూపుదిద్దుకుంటుంది' అని చెప్పారు. ఒక ఇంట్రెస్టింగ్ మూవీలో నటిస్తున్నందుకు ఆనందంగా ఉందని శ్రీరామ్ చెప్పారు.

యానిమేషన్ చిత్రానికి డాలర్ల పంట



యానిమేషన్ చిత్రం 'ఇన్‌సైడ్ అవుట్ 2' ప్రపంచవ్యాప్తంగా దుమ్ముదులుపుతోంది. చరిత్రలో ఇప్పటివరకూ ఏ యానిమేషన్ చిత్రం సాధించని అరుదైన ఫీట్‌ను నమోదు చేసింది. కేవలం మూడు వారాల్లోనే గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద వన్ బిలియన్ డాలర్లు (దాదాపు రూ.8500 కోట్లు) ఆర్జించింది. ఇటువంటి సంచలన రికార్డు సాధించడమే కాకుండా ఈ ఏడాది ఇప్పటివరకూ రిలీజైన అన్ని సినిమాల కలెక్షన్లను వెనక్కునెట్టి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. మొత్తానికి వన్ బిలియన్ డాలర్లు కొల్లగొట్టిన 11వ యానిమేషన్ సినిమాగా 'ఇన్‌సైడ్ అవుట్ 2' చరిత్ర సృష్టించింది. ఇండియాలోనూ రిలీజైన ఈ చిత్రం ఇప్పటికే రూ.100 కోట్ల పైచిలుకు కలెక్షన్లను సాధించడం విశేషం. 2015లో ఈ సినిమా మొదటి భాగం 'ఇన్‌సైడ్ అవుట్' జూన్ 19న విడుదలైంది. ఈ చిత్రానికి పీట్ డాక్టర్ దర్శకత్వం వహించారు. 11 ఏళ్ల రిలే అండర్సన్ అనే బాలిక మెదడులోని భావోద్వేగాలైన ఆనందం, కోపం, చిరాకు, బాధ, భయం యానిమేషన్ రూపు సంపాదించుకుని.. ఆమె ఆలోచనల్ని, నిర్ణయాల్ని ఎలా ప్రభావితం చేస్తాయి అనేది ఈ సినిమా కథ. ఈ సినిమా లైఫ్‌టైమ్ కలెక్షన్స్ దాదాపు 900 మిలియన్ డాలర్లు (రూ.7500 కోట్లు). ఈ సినిమాకు సీక్వెల్‌గా తెరకెక్కింది 'ఇన్‌సైడ్ అవుట్ 2'. జూన్ 14న విడుదలైన ఈ సీక్వెల్‌కు కెల్సీ మన్ దర్శకత్వం వహించారు. దాదాపు 96 నిమిషాల నిడివి కలిగిన ఈ సినిమాను ప్రముఖ హాలీవుడ్ నిర్మాణ సంస్థ వాల్ట్ డిస్నీ అనుబంధ సంస్థ పిక్సర్ నిర్మించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తన తోటి మిత్రులతో ఐస్ హాకీ ఆడే సమయంలో 13 ఏళ్ల రిలే అండర్సన్ జీవితంలోకి ఆందోళన, అసంతృప్తి, సిగ్గు, అసూయ ప్రవేశిస్తాయి. ఆ క్షణం నుంచి సినిమా ఎన్ని మలుపులు తీసుకుందనేది దర్శకుడు చాలా వినోదాత్మకంగా చూపించారు. టీనేజర్లను విపరీతంగా ఆకట్టుకునేలా తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రస్తుతం కుటుంబ సమేతంగా ప్రేక్షకులు క్యూ కడుతున్నారు. ఇదే ఊపు కొనసాగితే ఈ సినిమా మరిన్ని రికార్డులు సాధించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

హారర్ మిస్టరీ...



బెల్లంకొండ సాయిశ్రీనివాస్, అనుపమా పరమేశ్వరన్ జంటగా ఓ హారర్ మిస్టరీ సినిమాలో నటిస్తున్నారు. 'చావు కబురు చల్లగా' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం వహిస్తున్నారు. సాహూ గారపాటి నిర్మిస్తున్నారు. సోమవారం ఈ సినిమాను ప్రారంభించారు. ఈ సినిమా ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత నవీన్ యెర్నేని క్లాప్ కొట్టగా, నిర్మాత దిల్‌రాజు కెమెరా స్విచ్చాన్ చేశారు. సతీశ్ కిలారు, అన్మోల్ శర్మ స్క్రిప్ట్ అందించారు. జూలై 11 నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని, ఇప్పటివరకూ ఎవ్వరూ తీయని కథాంశంతో సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రానికి ఎడిటర్: నిరంజన్ దేవరమానే, డీఓపీ: చిన్మయ్ సలార్కర్, సంగీతం: బి.అజనీశ్ లోక్‌నాథ్.

సునయన పెళ్లి అతనితోనేనా?



'కుమారి వర్సెస్ కుమారి' చిత్రంతో వెండితెర ప్రవేశం చేశారు సునయన. 'రాజరాజచోర' చిత్రంతో హిట్ అందుకుని ఆ తర్వాత కొన్ని సినిమాలు, 'మీట్ క్యూట్', 'ఇన్‌స్పెక్టర్ రిషి' వెబ్ సిరీస్‌లో నటించారు. కొన్ని రోజుల క్రితం తనకు నిశ్చితార్థం అయ్యిందని సోషల్ మీడియాలో ప్రకటించి.. తన కాబోయే భర్త వేలు పట్టుకున్న ఫొటోను షేర్ చేశారు. కానీ తను పెళ్లాడబోయే వ్యక్తి పేరు మాత్రం చెప్పకుండా అందరినీ సస్పెన్స్‌లో పెట్టారు. తాజాగా, ఆమె పెళ్లి చేసుకోబోయేది దుబాయ్‌కు చెందిన ఖలీద్ అల్ అమేరి అనే యూట్యూబర్‌ను అని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దీనికి కారణం జూన్ 26న ఖలీద్ అల్ అమేరి తన ఇన్‌స్టా ఖాతాలో ఓ అమ్మాయితో ఉంగరాలు మార్చుకున్న ఫొటోను పోస్ట్ చేశారు. దీంతో సునయన నిశ్చితార్థం చేసుకున్న వ్యక్తి.. పెళ్లి చేసుకోబేయేది ఖలీల్‌నే అని అందరూ అనుకుంటున్నారు. కాగా, ఖలీల్‌కు ఇప్పటికే సలామా మొహమ్మద్‌తో పెళ్లయిందని, ఫిబ్రవరి 14న వారిద్దరూ విడాకులకు అప్లై చేయగా వెంటనే విడాకులు మంజూరు అయ్యాయట. ఈ విషయాన్ని స్వయంగా ఖలీల్ భార్య సలామానే చెప్పారు.

రామ్‌చరణ్ సొంత చిత్రంలో నిఖిల్



వి మెగా పిక్చర్స్ పతాకంపై చిత్రాలు నిర్మించడానికి హీరో రామ్‌చరణ్ నిర్మాణరంగంలోకి ప్రవేశించారు. యూవీ క్రియేషన్స్ విక్రమ్‌రెడ్డి ప్రొడక్షన్ పార్ట్‌నర్. అభిషేక్ పిక్చర్స్ అధినేత అభిషేక్ అగర్వాల్ వీరిద్దరితో చేతులు కలిపారు. నిఖిల్ హీరోగా నిర్మించే తొలి చిత్రం 'ది ఇండియా హౌస్' నిర్మాణానికి సోమవారం శ్రీకారం చుట్టారు. సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటించే ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్ కీలక పాత్ర పోషించనున్నారు. 1905వ సంవత్సరం నేపథ్యంగా ప్రేమ, విప్లవం అంశాలతో రూపుదిద్దుకొనే ఈ చిత్రం షూటింగ్ హంపీలోని విరూపాక్ష దేవాలయంలో ప్రారంభమైంది. మంగళవారం నుంచి రెగ్యులర్ షూటింగ్ జరుగుతుంది. ఈ చిత్రానికి కెమరూన్ బ్రైసన్ ఛాయాగ్రాహకుడు.

ఐదుగురు స్నేహితుల వినోదం



ఎమ్మెస్ చదవడానికి విదేశాలకు వెళ్లిన ఐదుగురు చిన్ననాటి స్నేహితుల మధ్య జరిగే సంఘటనల ఆధారంగా రూపుదిద్దుకుంటున్న చిత్రం 'ది బర్త్‌డే బాయ్'. రవికృష్ణ, సమీర్ మళ్లా, రాజీవ్ కనకాల ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని విస్కీ దర్శకత్వంలో బొమ్మా బొరుసా సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రం టీజర్‌ను దర్శకుడు మెహర్ రమేశ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు విస్కీ మాట్లాడుతూ 'ఇదొక కామెడీ డ్రామా. చిత్రంలోని ప్రతి పాత్ర ఎంటర్‌టైన్ చేస్తుంది. ఐదుగురు స్నేహితులకు ఎదురైన అనుభవాలు, వాటి పర్యావసానాలు చాలా ఆసక్తికరంగా ఉంటాయి. ఈ నెల 19న సినిమాను విడుదల చేస్తాం' అని చెప్పారు.


టీడీపీ కార్యాలయంపై దాడి చేసేందుకు కార్లలో వస్తున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు (ఫైల్)

టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో
విచారణ ప్రారంభం

- రెండు రోజులుగా వివరాలుసేకరిస్తున్న పోలీస్ బృందం
- సీసీ కెమెరా ఫుటేజ్‌ల పరిశీలన
- బాధితులను, ప్రత్యక్ష సాక్షులను విచారిస్తున్న పోలీసు అధికారులు
- అజ్ఞాతంలో ప్రధాన నిందితుడు సహా పలువురు కీలక వ్యక్తులు
- నిందితుల్లో అత్యధిక మంది గుంటూరు వాసులే
- వైసీపీ కీలక నేత అనుచరుల ఆధ్వర్యంలోనే దాడి
- పాత్రధారులతోపాటు సూత్రధారులకు కూడా బిగుస్తున్న ఉచ్చు


బాధితులను పరామర్శిస్తున్న చంద్రబాబు (ఫైల్)

గుంటూరు, జూలై 1: తెలుగు దేశం పార్టీ కార్యాలయంపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడిన ఘటనపై పోలీసులు దృష్టి సారించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌పై జరిగిన దాడి ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన విషయం విధితమే. నాటి సీఎం జగన్మోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే కారణంతో 2021 అక్టోబరు 19న టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ అరాచకమూకలు దాడికి తెగబడ్డాయి. వైసీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామ కృష్ణారెడ్డి, వైసీపీ యువ నాయకుడు దేవినేని అవినాష్‌ల ఆధ్వర్యంలో వారి అనుచరులే ఈ దాడికి పాల్పడినట్లు అప్పట్లో టీడీపీ శ్రేణులు ఆరోపించాయి. వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు పానుగంటి చైతన్య ఆధ్వర్యంలో గుంటూరు నుంచి పెద్దసంఖ్యలో అసాంఘిక శక్తులు, రౌడీషీ టర్లు దాడికి తెగబడ్డారని ఆరోపణలు వచ్చాయి. గుంటూరు, మంగళగిరి, విజయవాడ ప్రాంతాలకు చెందిన అసాంఘిక శక్తులు తొలుత వైసీపీ కేంద్ర కార్యాలయం వద్ద సమావేశమై అక్కడి నుంచి పెద్ద సంఖ్యలో కార్లు, ద్విచక్ర వాహనాలపై మూకుమ్మడిగా టీడీపీ కార్యాలయంపై దాడిచేశారు. ఆ సమ యంలో టీడీపీ కార్యాలయ ప్రధానద్వారం గేట్లు మూసిఉండగా బలవం తంగా వాటిని నేలమట్టం చేసి ఒక్కసారిగా కార్యాలయంలోకి చొరబడ్డా రు. తొలుత కార్యాలయ అద్దాలు, ఫర్నిచర్, దొరికిన వస్తువును దొరికినట్లు ధ్వంసం చేస్తూ బీభత్సం సృష్టించారు. ఈ దాడికి సంబంధిం చిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. అంతేగాక పార్టీ నేతలు అందులో పనిచేసే సిబ్బంది తమ సెల్ ఫోన్లలో ఆయా దృశ్యాలను చిత్రీకరించారు. ఆయా సీసీ కెమెరాలో దాడికి పాల్పడిన అత్యధిక మంది ముఖాలు దాదాపుగా స్పష్టంగా కనిపించాయి. దీంతో వారందరిని గుర్తించేందుకు పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు సాగిస్తున్నారు.

దాడికి నేతృత్వం వహించిన వైసీపీ విద్యార్థి నేత పానుగంటి చైతన్య

గత వైసీపీ ప్రభుత్వంలో గుంటూరులో అన్ని తానే అన్నట్లుగా ఎమ్మెల్సీ అప్పిరెడ్డి ప్రధాన అనుచరుడిగా రెచ్చిపోయిన పానుగంటి చైతన్య టీడీపీ కార్యాలయంపై దాడికి నేతృత్వం వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆయన ఆధ్వర్యంలో గుంటూరులోని గుజ్జనగుండ్ల, మారుతీనగర్, ఏటి అగ్రహారం, పాతిమానగర్, రామిరెడ్డినగర్, నల్లచెరువు, ఏటుకూరురోడ్డు, పాత గుంటూరు, శ్రీనగర్ తదితర అనేక ప్రాంతాలకు చెందిన యువకులు పెద్ద సంఖ్యలో ఈ దాడికి తెగబడ్డారు. ముఖ్యంగా ఇందులో పలువురు వైసీపీ కార్పొరేటర్లు, షాడో కార్పొరేటర్లు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, నగర, జిల్లా వైసీపీ నాయకులు కీలకంగా వ్యవహరించారు. ఇరువురు మహిళా కార్పొరేటర్ల భర్తలు తమ డివిజన్ల నుంచి పెద్ద సంఖ్యలో యువకులను సమీకరించి ఈ దాడికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. పలువురు రౌడీషీటర్లు, మాజీ రౌడీషీటర్‌లు కూడా ఈ దాడిలో పాల్గొనడం కలకలం రేపింది.

చైతన్య సహా పలువురు అజ్ఞాతంలోకి..

అయితే సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వారి అంచనాలను మించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో షాక్‌కు గురైన చైతన్య అదే రోజు నగరం విడిచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయనతో పాటు పలువురు కీలక నాయకులు కూడా అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం చైతన్య బెంగళూరులో తలదాచుకుంటున్నట్లు పోలీస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

మరోసారి వైసీపీనే తిరిగి అధికారంలోకి వస్తుందని భావించిన అనేకమంది అసాంఘిక శక్తులు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అరాచకాలకు తెగబడ్డారు. ముఖ్యంగా వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడిగా చలామణి అవుతున్న పానుగంటి చైతన్య మరింతగా రెచ్చిపోయారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నుంచి ఇటీవల జ రిగిన సార్వత్రిక ఎన్ని కల పోలింగ్ వరకు వీరి ఆగడాలు శ్రుతి మించాయి. గత ఎన్నికల పోలింగ్ రోజున భారత్ పేటలోని పోలింగ్ బూత్ వద్ద జేబులో నోట్ల కట్టలతో నిలబడి పోలింగ్‌బూత్‌లోకి వెళ్లేవారికి డబ్బులు ఇస్తూ ప్రలోభాలకు గురిచేశాడు. అడ్డుకునేం దుకు ప్రయత్నించిన టీడీపీ అభ్యర్థి భర్తపై పోలీసులతో దాడి చేయించాడు. పోలింగ్ బూత్ వద్ద గొడవకు దిగాడు. గొడవ విషయం తెలుసుకు ని ఎంపీ గల్లా జయదేవ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు బూత్ వ ద్దకు రాగా జయదేవ్ కారు అద్దం పగలగొట్టి ఆయనపై దాడికి యత్నిం చాడు. అలాగే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున లిటిల్ ఫ్లవర్స్ స్కూల్ బూత్ వద్ద టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్‌పై ఎగబడి తీవ్రస్థాయిలో దూషించాడని కూడా తెలుగుదేశం కార్యక ర్తలు వాపోతున్నారు. అంతేగాక జిల్లావ్యాప్తంగా గుట్కా వ్యాపారమంతా ఈయన చేతుల్లోనే జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. నగరంలోని రోడ్ల వెంట తోపుడుబండ్ల వ్యాపారుల నుంచి నెలవారి వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా ప్రధాన జంక్షన్లలో వ్యాపారానికి డిమాండ్ ఉన్నచోట వారిని ఖాళీ చేయించి వేరొకరికి ఇప్పించి పెద్దమొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. ఇవేగాక అనేక అనైతిక కార్యకలాపాలలోనూ ఆయన పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.


దాడిలో ధ్వంసమైన కార్యాలయ అద్దాలు (ఫైల్)

టీడీపీలో చేరతామంటూ చైతన్య సహా పలువురు నేతల రాయబేరాలు

వైసీపీ ప్రభుత్వ హయాంలో రెచ్చిపోయిన చైతన్య సహా పలువురు షాడో కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు, టీడీపీ కార్యాలయంపై దాడి కేసు నిందితులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు. ఇంకా తాము వైసీపీలోనే కొనసాగితే తమను టార్గెట్ చేస్తారని, ఆయా కేసుల్లో ఇబ్బందిపడతామని భయపడిన ఆయా నేతలు ఇప్పటికే పార్టీ మారేందుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పటికే వారు టీడీపీలో వివిధ హోదాల్లో ఉన్న నేతలను సంప్రదించినట్లు తెలుస్తోంది. తాను టీడీపీలో చేరతానంటూ చైతన్య టీడీపీకి చెందిన నేతలను సంప్రదించగా వారినుంచి స్పష్టమైన హామీ లభించలేదని తెలిసింది. గత ప్రభుత్వంలో చైతన్య అరాచకాలతో పాటు టీడీపీ కార్యాలయంపై దాడిలో పాత్రధారిగా ఇప్పటికే తెలుగుదేశం పార్టీ గగ్గోలు పెడుతున్న సమయంలో ఆయనను పార్టీలోకి తీసుకుందామని ప్రతిపాదిస్తే పార్టీ క్యాడర్ రియాక్షన్ తీవ్రంగా ఉంటుందని భయపడి వెనుకంజ వేసినట్లు సమాచారం.


సీఎం చంద్రబాబుని కలిసిన రైల్వే అధికారులు

రైల్వే ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తిచేయాలి

- సీఎం చంద్రబాబు ఆదేశం

గుంటూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి): రైల్వే ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైల్వే అధికారులను ఆదేశించారు. సోమవారం దక్షిణమధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌కు సీఎం కార్యాలయం నుంచి పిలుపు రాగా ఆయన గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ ఎం రామకృష్ణ, ఇతర అధికారులు, విజయవాడ డివిజన్ అధికారులతో కలిసి ఉండవల్లి సీఎం నివాసానికి వెళ్లారు. సీఎం చంద్రబాబుతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. త్వరలో రాష్ట్ర, కేంద్ర బడ్జెట్ సమావేశాలు జరగనుండటంతో ఈ భేటీకి ప్రాధాన్యం సంతరించుకొన్నది. సమావేశంలో ప్రధానంగా ఏపీలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. అమరావతి రాజధానికి నూతన రైలుమార్గం, నడికుడి - శ్రీకాళహస్తి, గుంటూరు - గుంతకల్లు రైల్వేడబ్లింగ్, ఆర్‌వోబీ, ఆర్‌యూబీల వంటి వివిధ అంశాలపై చర్చించారు. వచ్చే ఐదేళ్లలో రైల్వే, రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. రైలుమార్గాలకు అవసరమైన భూములను సేకరించి ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు సుముఖత వ్యక్తపరిచారని రైల్వేవర్గాలు తెలిపాయి.

పింఛన్ పంపిణీలో సచివాలయ ఉద్యోగి చేతివాటం

- ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జూలకంటి
- విచారించి సస్పెండ్ చేసిన మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు


చేతివాటం ప్రదర్శించిన వాలునాయక్

మాచర్ల రూరల్, జూలై 1: రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో పింఛన్ల పంపిణీ అట్టహాసంగా ప్రారంభమైంది. పింఛన్ల పంపిణీలో అవినీతికి తావు ఉండకూడదని పదే పదే సూచించినప్పటికీ కిందిస్థాయి ఉద్యోగులు తమ చేతివాటం మాత్రం మానుకోలేదు. సోమవారం మాచర్ల పట్టణంలోని 9వ వార్డు ఎరుకల కాలనీలో సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ మూఢావత్ వాలునాయక్ తన వార్డులో పింఛన్ పంపిణీ చేశారు. ఈ క్రమంలో 27 మంది పింఛన్ లబ్ధిదారుల నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.500 కట్ చేసి రూ.6500 చొప్పున అందించారు. మరో లబ్ధిదారుని వద్ద వేలి ముద్ర తీసుకొని డబ్బులు ఇవ్వకుండానే ఉడాయించాడు. దీనిపై లబ్ధిదారులు టీడీపీ నేతల దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పింఛన్ల పంపిణీలో అవినీతికి పాల్పడడమేంటంటూ ఆగ్రహించారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు 9వ వార్డుకు చేరుకొని మూఢావత్ వాలునాయక్‌ను విచారించి సస్పెండ్ చేశారు.

అక్రమంగా తరలిస్తున్న
36 కిలోల వెండి వస్తువుల పట్టివేత

చిలకలూరిపేట, జూలై 1: స్థానిక ఎన్ఆర్‌టీ సెంటర్‌లో ఆదివారం రాత్రి అర్బన్ పోలీసులు అనుమానాస్పదంగా జాతీయ రహదారిపై వెళ్తున్న ఒక కారును ఆపి తనిఖీ చేశారు. ఈ తనిఖీలోల 36 కిలోల వెండి వస్తువులు నాలుగు బ్యాగ్‌లలో ఉంచి తరలిస్తున్నట్టు పోలీసులు కనుగొన్నారు. వాటి విలువ సుమారు రూ 23.60 లక్షలు ఉంటుందని అంచనాగా ఉంది. వాటికి సరైన బిల్లులు చూపకపోవటంతో పోలీసులు వెండి వస్తువులను స్వాధీనం చేసుకొని వాణిజ్య పన్నుల శాఖ అధికారికి అందజేశారు. విజయవాడ నుంచి ఈ వస్తువులను మార్కాపురానికి తరలిస్తున్నట్టు భావిస్తున్నారు. కారులో ఉన్న అర్జున్‌సింగ్, సూర్‌సింగ్, విక్రసింగ్ అనే ముగ్గురు వ్యక్తులు ఈ వెండి వస్తువులను తరలిస్తున్నట్టు అర్బన్ సీఐ పీ రమేష్ సోమవారం తెలిపారు. మధ్యవర్తుల సమక్షంలో ఈ వస్తువులను వాణిజ్య పన్నుల శాఖ అధికారి మల్లికార్జున్‌కు అందజేశామని చెప్పారు.

పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ

- జగన్ ప్రభుత్వం రూ.వెయ్యి పెంచడానికి ఐదేళ్లు పట్టింది
- పెన్షన్ పెంచిన ఘనత చంద్రబాబుదే
- రెవెన్యూశాఖలో ప్రక్షాళన
- వేల ఎకరాల ప్రభుత్వ భూమిని అడ్డుగోలుగా దోచుకుంది వైసీపీ ప్రభుత్వం
- రెవెన్యూశాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, జూలై 1: రాష్ట్రమంతా పండుగ వాతావరణంలో పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తుందని రెవెన్యూశాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సోమవారం నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా, పింఛన్ నగదు పంపిణీని మంత్రి ప్రారంభించారు. ఉదయం 6గంటల నుంచే ఆయన గ్రామాల్లో పర్యటించి లబ్ధిదారులకు పింఛన్‌లు పంపిణీ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేస్తూ ఒక్కొక్కరికి రూ.7వేల చొప్పున నగదును అందిస్తున్నామన్నారు. రూ.3వేల నుంచి రూ.4వేలకు పింఛన్ పెంపుదల, గడిచిన మూడు నెలలకు సంబందించి నెలకు రూ.వెయ్యి చొప్పున రూ.3వేలతో కలిపి రూ.7వేలు అందిస్తున్నామని పింఛన్‌దారులకు అనగాని తెలిపారు. రాష్ట్రంలో 65లక్షల 30వేల మందికి పెన్షన్‌లను అందిస్తున్నామని, ఒక్క రేపల్లె నియోజకవర్గంలోనే రూ.30కోట్లు వివిధ రకాల పెన్షన్‌లను లబ్ధిదారులకు అందించామన్నారు. పేద ప్రజల ఆకాంక్షలను నెరవేర్చటమే తమ లక్ష్యమని, జగన్ ప్రభుత్వంలో పెన్షన్‌ల విషయంలో పేద ప్రజలు ఎంతో క్షోభకు గురయ్యారన్నారు. పెన్షన్‌ను రూ.వెయ్యికి పెంచేందుకు జగన్‌కు నాలుగు సంవత్సరాలు పట్టిందని, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.వెయ్యి ఒక్కసారే పెంచి పింఛన్‌లు అందిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని జగన్ పాలనలో అప్పుల ఊబిలోకి దించారని, అన్ని ప్రాంతాలను విచ్ఛిన్నం చేసి ప్రజల మధ్య రాగద్వేషాలను పెంచేలా కుటిల రాజకీయాలు చేశారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో 30సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లిన ఘనత జగన్‌దేనన్నారు. ప్రభుత్వ భూములను జగన్‌అండ్‌కో అడ్డదారిలో తక్కువ ధరకే దోచుకున్నారన్నారు. తవ్విన కొద్ది వైసీపీ ప్రభుత్వం రెవెన్యూ శాఖలో చేసిన అక్రమాలు బయటపడుతున్నాయన్నారు. త్వరలో వీటన్నింటిపై శ్వేత పత్రాన్ని విడుదల చేస్తామన్నారు. అడ్డుగోలుగా భూములపై జీవోలు ఇచ్చిన వాటిని చట్టప్రకారం వెనక్కి తీసుకుంటామన్నారు. జగన్ పాలనలో అంతా అవినీతి, అరాచకం జరిగిందని, అధికారుల మెడపై కత్తి పెట్టి అడ్డుగోలుగా దోచేసుకున్నారన్నారు. రెవెన్యూశాఖను ప్రక్షాళన చెయ్యనున్నట్లు తెలిపారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని అఖండ మెజార్టీతో గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ముచెయ్యకుండా రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఆర్డీవో హేలా షారోన్, మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, టీడీపీ రాష్ట్ర నాయకులు పంతాని మురళీధర రావు, అనగాని శివప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


చిన్నమట్లపూడిలో వృద్ధురాలికి పింఛన్‌ను అందిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

చదువు, అభివృద్ధి సంతోషంగా జరగాల్సిన ప్రక్రియ

విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య


మాట్లాడుతున్న డాక్టర్ లావు రత్తయ్య

గుంటూరు(విద్య), జూలై 1: చదువు, అభివృద్ధి సంతోషంగా జరగాలని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పేర్కొన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ సోమవారం నుంచి బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులను ప్రారంభించింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రత్తయ్య మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పంచసూత్రాల (ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ప్లానింగ్, ట్రైనింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్, కౌన్సెలింగ్ సిస్టమ్, సీఆర్‌టీ తరగతులు, బోధన పద్ధతి) వల్లే తమ దగ్గర చదివిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని పేర్కొన్నారు. తల్లిదం డ్రులందరూ మీ పిల్లలను బాగా ప్రోత్సహించినట్లైతే వారు ఆరోగ్యంగా, మానసికంగా, సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	125, 134,145
చికెన్ విత్ స్కిన్	236.00
చికెన్ స్కిన్ లెస్	246.00

జీఎస్‌టీతో బలమైన ఆర్థికశక్తిగా భారత్

- పన్నుల రంగంలో అతి పెద్ద సంస్కరణ జీఎస్‌టీనే
- డీఆర్ఎం రామకృష్ణ

గుంటూరు, జూలై 1: గూడ్స్ సర్వీస్ టాక్స్ (జీఎస్‌టీ)తో భారత్ బలమైన ఆర్థిక శక్తిగా ఆవిర్భవించిందని గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం రామకృష్ణ పేర్కొన్నారు. సీజీఎస్‌టీ గుంటూరు కమిషనర్ సాధు నరసింహారెడ్డి అధ్యక్షతన జీఎస్‌టీ 8వ వార్షికోత్సవం జీటీ రోడ్డులోని టుబాకో అసోసియేషన్ హాల్లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ పన్నుల రంగంలో అతి పెద్ద సంస్కరణ జీఎస్‌టీయేనన్నారు. తద్వారా పన్నుల్లో భారీ మార్పులు వచ్చి, పన్నుల వ్యవస్థ పూర్తిగా చక్కబడిందన్నారు. దేశ ఆర్థికవ్యవస్థకు జీఎస్‌టీతో మంచి ప్రయోజనం చేకూరిందని తెలిపారు. టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశాలకు ఉత్తరాఖండ్ స్టేట్ నుంచి తాను హాజరైనట్లు తెలిపారు. జీఎస్‌టీ అనేది వినియోగదారులకు, ఉత్పత్తిదారులకు మేలు చేసేదిగా ఉందన్నారు. స్టేట్, సెంట్రల్ జీఎస్‌టీ అధికారులు పరస్పర సహకారంతో పనిచేయాలని సూచించారు. సెంట్రల్ జీఎస్‌టీ గుంటూరు కమిషనర్ సాధు నరసింహారెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లలో జీఎస్‌టీ వసూళ్ళు ఆర్థికంగా గణనీయమైన వృద్ధిని సాధించాయన్నారు. ఈ సందర్భంగా అత్యధికంగా జీఎస్‌టీ చెల్లించిన పన్ను చెల్లింపుదారులకు టాప్ టాక్స్ పేయర్స్ సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభచూపిన ఉద్యోగులకు, సోషల్ వర్కర్లకు, ఆరోగ్యవీరులకు ప్రశంసాపత్రాలను బహూకరించారు. రాష్ట్రపతి అవార్డు పొందిన ఐఆర్ఎస్ అధికారి, రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ వీరవల్లి అంకినీడు ప్రసాద్‌ను ప్రత్యేక ఆహ్వానితులుగా జ్ఞాపికతో సత్కరించారు. అలాగే క్రీడల్లో విజేతలుగా నిలిచిన ఉద్యోగులు, వారి పిల్లలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో సెంట్రల్ జీఎస్‌టీ అడిషనల్ కమిషనర్లు జీ రామకృష్ణరాజుయాదవ్, ఉపేంద్రకుమార్ ధృవ్, అసిస్టెంట్ కమిషనర్‌లు రవికుమార్, నాగరాజు, సీతారామరాజు, సూపరింటెండెంట్లు గాదె శ్రీనివాసరెడ్డి, టీవీజీకే మూర్తి, యుగంధర్, నవీన్‌రాజు, ఈశ్వరరావు, చిట్టి, గద్దె తిలక్, వివేకానంద తదితరులున్నారు.



ప్రసంగిస్తున్న డీఆర్ఎం రామకృష్ణ, వేదికపై సీజీఎస్‌టీ గుంటూరు కమిషనర్ నరసింహారెడ్డి, టుబాకో బోర్డు ఈడీ శ్రీధర్ తదితరులు

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

- విశాఖలో సాధువుల నుంచి కొనుగోలు
- పొట్లాలు కట్టి ఇక్కడ విక్రయం
- మూడున్నర కిలోల గంజాయి స్వాధీనం

మంగళగిరి సిటీ, జూలై 1: అక్రమమార్గంలో డబ్బు సంపాదించాలని చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని మంగళగిరి పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. మంగళగిరి పట్టణ పోలీసుస్టేషన్‌లో సీఐ డి.వినోద్‌కుమార్ నిందితుడి వివరాలను వెల్లడించారు. తాడేపల్లి మార్కెట్ సెంటరు ప్రాంతానికి చెందిన గరిక శ్రీనివాసరావు గంజాయికి బానిసగా మారాడు. చెడు అలవాటునే వృత్తిగా మలుచుకుని గంజాయి విక్రయాలు జరుపుతున్నాడు. విశాఖపట్నం బీచ్ ప్రాంతానికి వెళ్లి అక్కడ సాధువుల వద్ద కిలోల కొద్దీ గంజాయి తీసుకువచ్చి దానిని చిన్న చిన్న పొట్లాలుగా కట్టి మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాల్లో విక్రయిస్తున్నాడు. నాలుగు రోజుల క్రి తం విశాఖపట్నం ఆర్కే బీచ్ వద్దకు వెళ్లి తనకు పరిచయం వున్న సాధువు వద్ద రూ.35వేల విలువైన మూడున్నర కిలోల గంజాయిని కొనుగోలు చేసి మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి మార్గంలోని చెట్లపొదల్లో దాచాడు. సమాచారం అందుకున్న మంగళగిరి పట్టణ ఎస్ఐ షేక్ ఖాదర్‌బాషా సిబ్బందితో కలిసి దాడి చేసి నిందితుడు శ్రీనివాసరావును అదుపులోకి తీసుకుని, మూడున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో పోలీసుసిబ్బంది సీహెచ్ కిరణ్‌కుమార్, ఎ.వేణుగోపాల్, యూఎస్ కిరణ్‌కుమార్, వి.ప్రసాదరావు పాల్గొన్నారు.


గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చూపుతున్న సీఐ వినోద్‌కుమార్

27,904 టిక్కీల మిర్చి అమ్మకం

గుంటూరు, జూలై 1(ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు సోమవారం 32,157 టిక్కీల మిర్చి విక్రయానికి రాగా అందులో 27,904 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డులో 16,461 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8000	16200
నెంబరు. 5	13500	15000
273	--	--
341	8500	16000
4884	--	--
సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	7500	20000
బ్యాడిగి	8500	15500
తెల్లకాయలు	5000	12000

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఏసీ కామన్ వెరైటీ		
334	8500	17000
నెంబరు 5	9000	9000
273	13500	13500
341	13500	13500
4884	13000	14000
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	9000	19500
బ్యాడిగి	9000	16000
దేవనూరుడీలక్స్	13700	13700
తెల్లకాయలు	5000	11500

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె



ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మతో కలిసి దివ్యాంగుడికి పింఛను డబ్బులు అందజేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీధర్

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

● ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్లరూరల్, జూలై 1: ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంపు చేసి అర్హు లందరికీ పింఛన్ అందజేసిన మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. సోమవారం బాపట్ల మండలం స్టూవర్టుపురం, పాండురంగాపురం, జమ్ములపాలెం గ్రామాల్లో పెన్షన్‌దారులకు పెరిగిన పెన్షన్లను ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. పాండురంగాపురంలో మందబుద్ధి, దివ్యాంగులైన ముగ్గురు పిల్లలకు పెరిగన పెన్షన్‌తోపాటు వేగేశన ఫౌండేషన్ ద్వారా ఒక్కొక్కరికి రూ.1500ల చొప్పున గత 10 సంవత్సరాలు నుంచి ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కావూరి శ్రీనివాసరెడ్డి, చెన్నుపాటి కిషోర్, కుక్కల శ్రీనివాసరెడ్డి, జనసేనపార్టీనాయకులు శ్రీమన్నారాయణ, ఈవోపీఆర్డీ పులి శరత్‌బాబు, బాపట్ల తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛను : ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీధర్

బాపట్ల, జూలై 1 : ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకెళ్ళి నగదు అందజేస్తున్నట్లు ఇన్‌చార్జి కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ తెలిపారు. నూతన ప్రభుత్వం పెంచిన పెన్షన్ నగదు పంపిణీ కార్యక్రమాన్ని ఇన్‌చార్జి కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మతో కలిసి బాపట్లలో సోమవారం ప్రారంభించారు. బాపట్ల మండలం పాండురంగాపురంలోని దివ్యాంగులు, వృద్ధుల గృహాలకు స్వయంగా వెళ్లి లబ్ధిదారులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2,33,100 మంది లబ్ధిదారులకు 9,500మంది ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పెన్షన్ సొమ్ము పంపిణీ చేస్తున్నామన్నారు. ఉదయం 6గంటలు నుంచి జిల్లా వ్యాప్తంగా పంపిణీ కార్యక్రమం జరుగుతుండగా ప్రజాప్రతినిధులు భాగస్వాములయ్యారన్నారు. 11కేటగిరిలోని లబ్ధిదారులకు 3నుంచి 4వేల రూపాయలకు పెన్షన్ పెరిగిందన్నారు. ఏప్రిల్, మే,జూన్ నెలల్లో పెరిగిన అరియర్స్ 3వేలు కలిపి మొత్తం 7వేల రూపాయల చొప్పున అందించటం శుభపరిణామన్నారు. దివ్యాంగులకు 3నుంచి 6వేల రూపాయలకు పెన్షన్ పెరిగిందన్నారు. గతనెలలో రూ.67కోట్లుగా పంపణి చేయగా ప్రస్తుతం పెరిగిన సొమ్ముతో రూ.157 కోట్లు పంపిణి చేస్తున్నారన్నారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రభుత్వం నేరుగా లబ్ధిదారులకే డబ్బులు అందజేస్తున్నట్లు వివరించారు.

ఎన్నికల హామీని నెరవేర్చాం : వేగేశన

ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చుకుంటూ జయప్రదంగా ఎన్టీఆర్‌భరోసా పెన్షన్ పంపిణి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. కూటమి ద్వారా ఏర్పడిన ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో గంధం రవీందర్, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంపిడివో పి.విజయశేఖర్, మున్సిపల్ కమీషనర్ బి.శ్రీకాంత్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, నాయకులు పరీద్‌మస్తాన్, దాసరి యోహాను, విన్నకోట వీరయ్యానాయుడు తదితరులు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెంలో..

పిట్టలవానిపాలెం, జూలై 1 : మండలంలోని చందోలు, పిట్టలవానిపాలెం గ్రామపంచాయతీల్లో సోమవారం కూటమి శ్రేణులు, సంబంధితాధికారులతో కలిసి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. పెన్షన్‌లను పెంచి అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని నరేంద్రవర్మ పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల, గ్రామ కూటమిశ్రేణులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. మంతెనవారిపాలెం, కొత్తపాలెం, జీఎస్‌పాలెం, అలకాపురం, అల్లూరు, పోతనకట్టవారిపాలెం, ఖాజీపాలెం, పిట్టువారిపాలెం, భవనంవారిపాలెం, కోమలి, సంగుపాలెం, కోడూరు గ్రామపంచాయతీలలో పెన్షన్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు.

కర్లపాలెం మండలంలో..

కర్లపాలెం, జూలై 1: మండలంలోని పేరలి, కర్లపాలెం, యాజలి గ్రామాల్లో ఎమ్మెల్యే నరేంద్రవర్మ పాల్గొని మూడునెలల పెన్షన్ పెంపు కలిపి ఒకేసారి రూ.7 వేల పెన్షన్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజి, తహసీల్దార్ నిర్మలా నందబాబా, జనసేన నాయకులు నామన శివన్నారాయణ, గొట్టిపాటి శ్రీకృష్ణ, చిలకల సురేంద్రబాబు, మాదసాని బాలాజి, దామర్ల సూర్యనారాయణ, దామర్ల పూర్ణచంద్రరావు, కార్యదర్శి సునీత, కూటమి నాయకులు పాల్గొన్నా రు.



జంపనిలో తిరుపతి పాదయాత్రకు వెళుతున్న టీడీపీ కార్యకర్తలను కలిసిన ఎమ్మెల్యే ఆనందబాబు

రాక్షసపాలన అంతానికి మొక్కుబడులు దోహదపడ్డాయి

● ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, జూలై 1 : రాష్ట్రంలో కొనసాగిన జగన్మోహన్‌రెడ్డి రాక్షస పాలన అంతానికి ప్రజలు మొక్కుకున్న మొక్కుబడులు ఎంతగానో దోహదపడ్డాయని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. సోమవారం జంపనికి చెందిన టీడీపీ కార్యకర్తలు మన్నె శ్రీనివాసరావు, పెరుమాళ్ల వెంకటసుబ్బయ్య, పెరుమాళ్ల వంశీకృష్ణ పాదయాత్రగా తిరుపతికి బయలుదేరారు. రాష్ట్రంలో కూటమి పాలన రావాలని నియోజకవర్గంలో ఆనందబాబు విజయం సాధించాలని తిరుపతి వేంకటేశ్వర స్వామిని పాదయాత్రతో వచ్చి దర్శించుకుంటామని మొక్కుకున్నారు. అనుకున్న ప్రకారంగా మొక్కు తీర్చుకునేందుకు ముందుగా గ్రామంలో అన్ని ఆలయాలను సందర్శించి పూజలు జరిపారు. అనంతరం పాదయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆనందబాబు పాల్గొని కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమల తిరుపతి పాదయాత్రకు ఎమ్మెల్యే సంఘీభావం

కొల్లూరు, జూలై 1 : టీడీపీ, జనసేన కూటమి విజయం సాధించిన సందర్భంగా తిరుమల తిరుపతి పాదయాత్రకు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సంఘీభావం తెలిపారు. సోమవారం కొల్లూరులో మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్ 12 రోజులు తిరుపతి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కొల్లూరులోని విఘ్నేశ్వర స్వామి ఆలయంలో 1116 కొబ్బరి కాయలు కొట్టి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. పూజల్లో ఎమ్మెల్యే ఆనందబాబు, ఆయన తనయుడు అఖిలేష్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్, బి.చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రగా వెళ్తున్న మధుసూదనప్రసాద్‌కు సాదర స్వాగతం

భట్టిప్రోలు, జూలై 1 : సీఎం జగన్‌రెడ్డి రాక్షస పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగించాలని టీడీపీ అధికారంలోకి రావాలని కోరుకున్న ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కోరుకున్న ప్రకారం మొక్కులు తీర్చుకుంటున్నట్లు మాజీ ఎంపీపీ కొల్లూరు టీడీపీ నాయకులు కనగాల మధుసూదనప్రసాద్ తెలియజేశారు. మొక్కులో భాగంగా కొల్లూరు నుంచి తిరుమలకు కాలినడకన సోమవారం బయలుదేరారు. స్థానిక నాయకులు మోటూరు పుణ్యశ్రీనివాసరావు స్థానిక గ్రామదేవత కట్లమ్మతల్లి దేవస్థానంలో పూజలు జరిపించారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

● టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి తాతా జయప్రకాష్‌నారాయణ

బాపట్ల,జూలై 1 : పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసి పనిచేస్తుందని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తాతా జయప్రకాష్ నారాయణ. తెలిపారు. మండలంలోని నందిరాజుతోట గ్రామంలో సోమవారం పెంచిన పింఛన్ల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, మరీదు వెంకటేశ్వరరావు, బాలకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చెప్పిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

● మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జిట్టా ప్రమీలారాణి

బాపట్ల, జూలై 1: ఎన్నికలకు ముందు చెప్పిన మాటను నిలబెట్టుకొని కూటమి ప్రభుత్వం పెన్షన్ పెంచి ఇస్తుందని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జిట్టా ప్రమీలారాణి తెలిపారు. పట్టణంలోని 16, 20వార్డులలో సోమవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిట్టా శ్రీనివాసరావు, అందేల మల్లేశ్వరరావు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మామిడి రమేష్, జనసేన నాయకురాలు కత్తి నాగలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి

● నియోజకవర్గంలో 44,204మందికి పింఛన్ల పంపిణీ

● రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, జూలై 1: పింఛన్ డబ్బుల కోసం లబ్ధిదారులు ఇకపై ఇబ్బంది పడాల్సిన పనిలేదని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకా రం సాధారణ పింఛను రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు పింఛన్ ను ఇంటి వద్దనే అందిస్తున్నామని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని రేపల్లె మండలం పేటేరు, పట్టణంలోని 13వవార్డు, నిజాంపట్నంలోని జల్లా బజార్, నగరం మండలం చిన్నమట్లపూడి, చెరుకుపల్లి గ్రామాల్లో మంత్రి అనగాని పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వ తేదీనే ఇంటి వద్దకే పింఛన్ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో కుంటిసాకులు చూపించి పింఛన్‌లో కోత విధించారన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పింఛన్‌ను అందించే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. నియో జకవర్గంలో మొత్తం 44,204 మంది లబ్ధిదారులకుగాను రూ.30కోట్లను అందిస్తున్నామని తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలైన రహదారులు, తాగునీరు, పట్టణంలోని 100పడకల వైద్యశాల, డ్రైయినేజీ వ్యవస్థ, సాగునీటి కాల్వలను అభివృద్ధి దిశగా ముందుకు వెళ్ళతున్నామన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందిస్తామని హామీనిచ్చారు. మండలాల్లో ఉన్న ప్రధాన సమస్యలపై దృష్టిపెట్టారని, ఒక్కొక్కటి అభివృద్ధి దిశగా ముందుకు వెళ్ళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, టీడీపీ నాయకులు పంతాని మురళీధరరావు, గూడపాటి శ్రీనివాసరావు, తాతా ఏడుకొండలు, కొలసాని రాము, పూషడపు కుమార స్వామి, ఓగిబోయిన వెంకట యాదవ్, విచారపు వీరయ్య, గోగినేని పట్టాభిరామారావు, మల్లాది రామకృష్ణ, గోగినేని వసుధ, బొమ్మిడి రామకృష్ణ, నర్రా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



చెరుకుపల్లి మండలం గూడవల్లిలో దివ్యాంగుడికి పింఛన్ అందిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

పట్టలేని ఆనందం..భూపతి సావిత్రమ్మ

మాకష్టాలను చూసి సీఎం చంద్రబాబు పింఛన్లను పెంచటం సంతోషంగా ఉంది. ధరలు పెరిగినందున ఇన్నాళ్లు వచ్చిన తక్కువ పెన్షన్‌తో ఏదైన కొనాలన్న ఇబ్బందిపడ్డాం, కొత్త పింఛన్‌తో సమస్య తీరనున్నదని ప్రభుత్వానికి రుణపడి ఉంటామని భూపతి సావిత్రమ్మ అన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు.. ప్రమీల

ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా రూ.3వేల పింఛన్‌ను రూ.4వేలకు పెంచి గత మూడు నెలలకు రూ.3వేలు కలిపి మొత్తం రూ.7వేలు ఇవ్వటంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట నిలబెట్టుకున్నారని అరవపల్లికి చెందిన ప్రమీల అన్నారు. వృద్ధాప్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న మందులు కొనలేని పరిస్థితుల్లో పెన్షన్ పెంపుదలతో ఆ కష్టాలు కొంత తీరుతాయన్నారు.

పేదల గృహాల్లో పింఛన్ల పండుగ

● రూ.7 వేలు నగదు లబ్ధిదారులకు అందజేత

● అవ్వా తాతలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

● ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

కొల్లూరు, జూలై 1 : పింఛన్ల పంపిణీతో రాష్ట్రవ్యాప్తంగా పేద వర్గాల్లో పండుగ వాతావరణం నెలకొన్నదని మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి పింఛన్ రూ.4 వేలు పెంచి 1వ తేదీనే లబ్ధిదారులకు అందించినట్లు ఆయన తెలిపారు. సోమవారం కొల్లూరు గాంధీనగర్‌లో (ఎస్టీ కాలనీ) వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి పెంచిన పింఛన్ రూ.7 వేలు సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి లాగా మోసం చేయకుండా దశల వారీ కాకుండా ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్, మే, జూన్ నెల నుంచి రూ.4వేలు పింఛన్‌ను అమలు చేస్తూ ఆ మూడు నెలలకు సంబంధించిన మూడు వేలు జూలై నెల 4 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు పింఛన్ నగదును లబ్ధిదారులకు పంపిణీ చేయిస్తున్నామన్నారు. గాంధీనగర్‌లో పింఛన్ లబ్ధిదారులు ఎమ్మెల్యే సమక్షంలో చంద్రబాబు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్, బి.చలమయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు షైనేని మురళీకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, గుమ్మడి సాంబశివరావు, యలవర్తి కోటేశ్వరరావు, సనకా పాపారావు, వేములపల్లి మోహన్‌కృష్ణ, కాసరనేని మోహన్, సుంకర శ్రీను, కొడాలి నారాయణరావు, కొత్తపల్లి మధు, వెనిగళ్ల మహేష్, పబ్బిశెట్టి సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.



కొల్లూరులో లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు మండలంలో..

భట్టిప్రోలు, జూలై 1: సామాజిక పంపిణీలో భాగంగా భట్టిప్రోలు గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఎమ్మెల్యే ఆనందబాబు ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 64.5 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులకు పింఛన్‌ను పంపిణీ చేస్తుందన్నారు. రూ.7 వేలు ఫించన్ పంపిణీతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ మునిలక్ష్మి, ఎంపీడీవో మల్లికార్జునరావు, ప్రత్యేకాధికారి హనుమంతరావు, ఎం ఈవో దేవరాజ్, మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, మండల కన్వీనర్ వాకా శేషు, కుక్కల వెంకటేశ్వరరావు, బసవపున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అమృతలూరు మండలంలో..

అమృతలూరు, జూలై 1: అమృతలూరులోని ఉత్తర ఎస్సీ కాలనీ లో ఎమ్మెల్యే ఆనందబాబు వృద్ధులకు సామాజిక పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పెన్షన్‌దారులతో మాట్లాడారు. వృద్ధులకు చేయూత ఇచ్చేందుకు వారి కష్టాలు తీర్చేందుకు నెలకు రూ.4వేలు పింఛను ఇస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట క్రొత్తపల్లి రవీంద్రబాబు, గొట్టిపాటి గంగాధర్, శరణుగిరి, స్థానిక అధికారులు, పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు.

చుండూరు మండలంలో..

చుండూరు, జూలై 1: మండలంలోని గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు వర్షం కురుస్తున్న ఆ వర్షంలోనే సచివాలయ సిబ్బందిని తీసుకుని పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అలపాడులో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ బాపట్ల పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడు తమ్మా శివారెడ్డి, మండల అధ్యక్షుడు యల్లారెడ్డి, బాలకోటిరెడ్డి, శ్రీమాన్, పారాబత్తుని నాని, చేపల శివయ్య, తన్నీరు హనుమంతరావు, ప్రసాద్, వెంకటరెడ్డి, ఆళ్ల వెంకటసుబ్బారెడ్డి, రుద్రపాటి శోభబుచ్చిబాబు, దేవరపల్లి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేమూరు మండలంలో..

వేమూరు, జూలై 1 : మండలంలోని జంపని దళితవాడలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆనందబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవ్వా తాతల పెన్షన్ల పెంపుదల చేయడంతో పాటు దివ్యాంగులు, ఒంటరి మహిళలు, అనారోగ్యవంతులు, వృత్తిపరమైన పేదలకు పెంచిన పెన్షన్లను అందిస్తున్నామన్నారు. దీంతో ప్రతి పేదవాడి కుటుంబంలో ఆనందం కనబడుతోందని అన్నారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, టీడీపీ రాష్ట్ర మైనారిటీ విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ హనీఫ్, సర్పంచ్ చుండూరు మరియమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు దండే సుబ్బారావు, జనసేన నాయకులు ఊసా రాజేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీటిని వినియోగించాలి : ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల, జూలై 1: డయేరియా నిర్మూలనకు స్వచ్ఛమైన, శుభ్రమైన తాగునీటిని వినియోగించాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. బాపట్ల మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులతో కలిసి సోమవారం డయేరియా నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే వారితో కలిసి పోస్టర్‌లు పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ విజయమ్మ, ఆర్డీవో గంధం రవీందర్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం బాపట్ల పాతబస్టాండ్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు.



బాపట్లలో ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

పరిసరాల శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం : ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, జూలై 1 : గ్రామాల్లో పరిసరాల శుభ్రత ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎమ్మెల్యే ఆనందబాబు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు మండల వైద్యాధికారి డాక్టర్ వెంకటసురేష్‌బాబు పర్యవేక్షణలో సోమవారం జంపని గ్రామంలో అతిసార మాసోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఆనందబాబు ప్రారంభించారు కార్యక్రమంలో వెల్లటూరు, భట్టిప్రోలు వైద్యాధికారులు రామలక్ష్మి, పద్మజ, కృష్ణవేణి, సంధ్యారాణి, ఎంపీడీవో శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శి వివేకానంద, సర్పంచ్, ఎంఈవో తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఉన్నత పాఠశాలలో టీచ్‌టూల్ ట్రైనింగ్

బాపట్ల,జూలై 1 : పట్టణంలోని సరస్వతీమెమోరియల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం బాపట్ల డివిజన్ టీచ్‌టూల్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని స్థాయిల్లోని టీచర్లకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి కోర్సు డైరెక్టర్, సమగ్రశిక్ష ఏఎంవో డాక్టర్ బి్మా మోజెస్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా ఖచ్చితమైన విధులను ఉపాధ్యాయులు నిర్వర్తించగలరన్నారు. కార్యక్రమంలో జిల్లా ఏపీసీ ఎం.వెంకటసుధాకర్, మాస్టర్ ట్రైనర్ శ్రీధర్, అక్రమ్ తదితరులు పాల్గొని శిక్షణ ఇచ్చారు. 9రోజులు శిక్షణ ఉంటుందన్నారు.

పెన్షన్ల పంపిణిని పరిశీలించిన సీఈవో

బాపట్ల,జూలై 1 :మండలంలోని అప్పికట్ల గ్రామంలో పెన్షన్ల పంపిణి కార్యక్రమాన్ని గుంటూరుజిల్లాపరిషత్ సీఈవో ఎన్ఎస్‌వీబీ వసంత రాయుడు సోమవారం పరిశీలించారు. పెన్షన్ల పంపిణిని సమర్ధవంతంగా, సక్రమంగా,వేగవంతంగా నిర్వహించాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

కొండుభొట్లపాలెంలో పింఛన్ల పంపిణి

బాపట్ల, జూలై 1: మండలంలోని కొండుభొట్లపాలెం గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన టీడీపీ పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజనీ, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణలు ఇంటింటా తిరిగి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణి చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కె.పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని అప్పికట్ల గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పటానికి క్షీరాభిషేకం చేశారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ పెంపుదల చేసి పేదకుటుంబాలకు ఆర్థికతోడ్పాటునందించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలుగుదేశంపార్టీనాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

యూనియన్ బ్యాంకు మేనేజర్‌గా మానస



కె.మానస

కర్లపాలెం, జూలై 1: కర్లపాలెంలోని యూనియన్ బ్యాంకు నూతన మేనేజర్‌గా కె.మానస ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఏలూరి పవర్‌పేట బ్రాంచ్‌లో అధికారిగా పనిచేస్తూ బ్రాంచ్ మేనేజర్‌గా పదోన్నతిపై కర్లపాలెం వచ్చారు. ఇక్కడ మేనేజర్‌గా పని చేస్తున్న భగత్‌సింగ్ రాజుపాలెం మేనేజర్‌గా బదిలీపై వెళ్లారు.

మొక్కులు తీర్చుకున్న పద్మశాలీయ యువకులు

భట్టిప్రోలు, జూలై 1 : నారా చంద్రబాబునాయుడు సీఎం కావాలని, నక్కా ఆనందబాబు భారీ మెజార్టీతో గెలవాలని స్థానిక కుమ్మరగుంటవారివీధికి చెందిన పద్మశాలీయ యువకులు విశ్వనాధపల్లి నాంచారమ్మతల్లికి మొక్కుకున్నారు. చంద్రబాబునాయుడు సీఎం కావడం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా నక్కా ఆనందబాబు గెలుపొందడంతో స్థానిక పద్మశాలీయ యువకులు సోమవారం విశ్వనాధపల్లి గ్రామంలో కొలువైయున్న నాంచారమ్మవారి ఆలయంలో మొక్కు చెల్లించుకున్నారు.

500లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

నగరం, జూలై 1: తీరప్రాంతంలో నాటుసారా తయారుచేస్తే ఉపేక్షించేది లేదని ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. సోమవారం ఎస్ఈబీ ఆధ్వర్యంలో నిజాంపట్నం మండలం పరిశావారిపాలెం గ్రామంలో 500లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గోపీకృష్ణ, శివకృష్ణలు పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తనాలు అమ్మకానికి సిద్ధం

చెరుకుపల్లి, జూలై 1: రాయితీపై వరివిత్తనాలు బీపీటీ 5204, 1224, 1061 విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏవో టి.బాలాజీ గంగాధర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ విత్తనాలు కావాల్సిన రైతు ఆధార్‌కార్డు, పొలం పాసుపుస్తకం జీరాక్స్ గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి పొందాలన్నారు. ప్రతి కేజీకి సబ్సిడి రూ.5లు ఇస్తామని చెప్పారు.

ఎన్నికల వ్యయ దస్త్రాలు వెంటనే అందజేయాలి

● ఇన్‌చార్జి కలెక్టర్ సీహెచ్ శ్రీధర్

బాపట్ల, జూలై 1: ఎన్నికల వ్యయానికి సంబంధించిన దస్త్రాలన్ని ఈనెల 4వ తేదీలోగా విధిగా ఎన్నికల కమిషన్‌కు నివేదించాలని ఇన్‌చార్జి కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, వారి ఏజెంట్‌లతో సోమవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల వ్యయంపై స్పష్టమైన నివేదికలు సమర్పించాలన్నారు. పోటీ చేసిన అభ్యర్థులంతా ఎన్నికల నియమ నిబంధనలు పాటించాల్సి ఉంద న్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తదుపరి ఎన్నికల్లో పోటీచేసే అవకాశాలు కోల్పోతారని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్, శాసనసభ స్థానాల్లో పోటీచేసిన అభ్యర్థులు ఎన్నికలకు వెచ్చించిన వ్యయానికి అకౌంట్స్ స్పష్టంగా చూపాలని ఆయన సూచించారు. దస్త్రా నమోదులో తప్పులు, పొరపాట్లు చేసి ఉంటే వాటిని తక్షణమే సరిదిద్దుకోవాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రధానపార్టీలు వెచ్చిస్తున్న అధిక వ్యయాన్ని నియంత్రించేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని పోటీచేసిన పలువురు అభ్యర్థులు డిమాండ్ చేశారన్నారు. సమావేశంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు పవార్ స్వప్నిల్, కనహయ్యపొద్దార్, డీఆర్వో సీహెచ్ సత్తిబాబు, నోడల్ ఆఫీసర్ హరికృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య పాల్గొన్నారు.

రేషన్ వాహనాన్ని పరిశీలించిన ఇన్‌చార్జి కలెక్టర్

పిట్టలవానిపాలెం, జూలై 1 : మండలపరిధిలోని అలకాపురం గ్రామపంచాయతీలో రేషన్ బియ్యం వాహనాన్ని ఇన్‌చార్జి కలెక్టర్ చామకూరి శ్రీధర్, జిల్లా పౌరసరఫరాలశాఖాధికారి విలియమ్స్, తహసీల్దార్ కె.స్ఫూర్తిలతో కలిసి సోమవారం పరిశీలించారు. రేషన్ వినియోగదారులను రేషన్ వాహనాల ద్వారా సరుకులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

చట్టపరిధిలో అర్జీలను పరిశీలించి పరిష్కరించాలి

● ఎస్పీ వకుల్ జిందాల్

బాపట్ల, జూలై 1 : ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను చట్టపరిధిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని ఎస్పీ వకుల్ జిందాల్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో జిల్లాలోని వివిధప్రాంతాల నుంచి వచ్చిన 45మంది ఎస్పీకి వినతిపత్రాలు అందజేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు స్వయంగా వచ్చి తమ తమ సమస్యలను అర్జీల రూపంలో తనకు తెలియజేయవచ్చు అన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ సీహెచ్.మురళీకృష్ణ, సీఐ సీహెచ్ సింగయ్య, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలపై అక్రమ కేసు ఎత్తివేయాలంటూ వినతి

బాపట్ల, జూలై 1 : జిల్లాలోని కొరిశపాడు మండలం ప్రాసంగపాడు గ్రామానికి చెందిన బాలికలపై పెట్టిన అక్రమ కేసును తొలిగించి తమపై దాడి చేసినవారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కారవేదికలో వినతిపత్రం అందజేశారు. బాలికలపై ఉద్దేశపూర్వకంగా దాడి చేసి కొట్టిన తమ్మిశెట్టి నాగదేవి, రాజేంద్ర, రత్తమ్మలు కర్రలతో ఇష్టానుసారంగా కొట్టి అసభ్య పదజాలంతో దూషించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కుటుంబసభ్యులతో బాలికలు జిల్లా పోలీసు కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు.

ప్రజాసమస్యలను తక్షణమే పరిష్కరించాలి

● జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబు

బాపట్ల, జూలై 1 : ప్రజలు నుంచి వస్తున్న అర్జీలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబు తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యను పరిష్కరించాలంటూ అర్జీలు అందజేశారు. ఆన్‌లైన్‌లో వచ్చిన అర్జీలపై ఆయన సమీక్షించారు. నమోదైన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు ఇప్పించాలంటూ వినతి

మండలంలోని అడవిగ్రామపంచాయతీ భీముని గుంటవాగు కట్టమీద నివసిస్తున్న 15 యానాది కుటుంబాలవారికి రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు, ఓటర్లుకార్డులు లేకపోవటం వల్ల తమకు ప్రభుత్వ పథకాలు వర్తించటంలేదని ఏవిధమైన పథకాలు పొందలేకపోతున్నామని బాధిత కుటుంబాలవారు సోమవారం ప్రజాసమస్యల పరిష్కారవేదికలో డీఆర్వోను కలిసి వినతిపత్రం ద్వారా వివరించారు. పడమర పిన్నిబోయనవారిపాలెం ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కనే గుడిసెలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నవారికి కూడా కార్డులు లేక ప్రభుత్వ సంక్షేమఫలాలు అందుకోలేకపోతున్నామని తమకు రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు, ఓటరుకార్డులు, ఇళ్ళస్థలాలు ఇచ్చి ఆదుకోవాలని బహుజనసమాజ్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు, నియోజకవర్గ ఇన్‌చార్జి గుదే రాజారావు, తురిమెళ్ళ అమేశ్వరరావు,ఏడుకొండలు తదితరులు బాధితులతో కలిసి డిమాండ్ చేశారు.

● కర్లపాలెం మండలం గణపవరంలో రజక చెరువును కొంతమంది అక్రమంగా తవ్వి మట్టి తరలించి సొమ్ము చేసుకుంటున్నారంటూ కె.వేణు సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో డీఆర్వోకు వినతిపత్రం ద్వారా తెలియజేశారు.

కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

● విద్యార్థులకు బ్యాగ్‌లు, పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి అనగాని

రేపల్లె, జూలై 1: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సోమవారం నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను గత ప్రభుత్వంలో నాడు నేడు పేరు కింద కోట్లాది రూపాయల నిధులను దోచుకుతిన్నారన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా విద్యార్థులు మెరుగైన విద్యను అందించే విధంగా ముందుకు వెళ్ళటంతో పాటు పాఠశాలల భవనాలను అధునాతనపద్ధతిలో తీర్చిదిద్దనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పంతాని మురళీధరరావు, బొమ్మిడి రామకృష్ణ, నర్రా సుబ్బయ్య, ఓగిబోయిన వెంకట్‌యాదవ్, కొలసాని రాము, గూడపాటి శ్రీనివాసరావు, ఏడుకొండలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

రేపల్లె, జూలై 1: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉన్నత వైద్యులు డాక్టర్ ఏవీ సుబ్బారావు అన్నా రు. సోమవారం డాక్టర్స్‌డే సందర్భంగా పేటేరులోని పరుచూరి బలరామయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించారు. 140మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాపూజీ, ఆదర్శవేదిక నాయకులు యడ్లపల్లి కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

రమేష్ హాస్పిటల్ వైద్యసేవలను వినియోగించుకోవాలి



రమేష్ హాస్పటల్‌ను ప్రారంభిస్తున్న ప్రముఖ పిల్లల వైద్యులు కొడాలి మోహన్ తదితరులు

చెరుకుపల్లి, జూలై 1: గ్రామీణ ప్రాంతంలో గుండె జబ్బులకు వైద్య సేవలు అందించేందుకుగాను అవుట్ పేషంట్ విభాగాన్ని ప్రారంభిస్తున్న రమేష్ హాస్పిటల్ వారు అభినందనీయులని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు కొడాలి మోహన్ అన్నారు. సోమవారం చెరుకుపల్లిలోని తెనాలిరోడ్డులో ఆయన ప్రారంభించారు. సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను మండల కేంద్రాలకు చేరవేయాలనే సంకల్పంతో డాక్టర్ రమేష్ హాస్పిటల్ ఏర్పాటు చేశారన్నారు. గుండెవైద్య పరీక్షలు, ఈసీజీ, ఎకో, కార్డియోగ్రామ్ సదుపాయాలు ఏర్పాటు చేశారన్నారు. వైద్యశాల బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తిక్ చౌదరి, మేనేజింగ్ డైరెక్టర్ పోతినేని రమేష్‌బాబు, డ్యూటీ డైరెక్టర్ మేనేజర్ రాయపాటి మమత, జనరల్ మేనేజర్ కొడాలి అనూష, డాక్టర్ కొడాలి కీర్తిచంద్ర పాల్గొన్నారు.

విద్యార్థులకు కంప్యూటర్ విద్య ఎంతో అవసరం

కొల్లూరు, జూలై 1: విద్యార్థులకు సాంకేతికపరమైన అంశాలు గురించి తెలుసుకోవడానికి కంప్యూటర్ విద్య ఎంతో అవసరమని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి పి.ఎర్రయ్య తెలిపారు. సోమవారం కొల్లూరులోని ఫోర్‌ఫ్రంట్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఇన్ఫో కంప్యూటర్ విద్యాసంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అందించారు. విద్యార్థులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు.

పండుగలా పింఛన్ల పంపిణీ

- లబ్ధిదారుల్లో ఆనందం
- సచివాలయ ఉద్యోగులతో పాలుపంచుకున్న టీడీపీ నేతలు
- ఇంటి వద్దకే పెంచిన పింఛన్
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి

పంగులూరు, జూలై 1 : ఎన్నికల సమయంలో ప్రజలకు టీడీపీ కూటమి ఇచ్చిన హామీ మేరకు పింఛన్‌ను రూ.4వేలకు పెంచి ఇంటివద్దకే పంపిణీ చేశామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని కొండమంజులూరు గ్రామంలో సోమవారం బీసీ కాలనీలో వీల్‌చైర్‌కు పరిమితమైన గుంజి వెంకటవిజయ్, గుంజి భానుప్రకాష్‌కు రూ.15వేల పింఛన్‌ను మంత్రి గొట్టిపాటి అందజేశారు. కదలలేనిస్థితిలో ఉన్న ఇద్దరి చిన్నారుల పరిస్థితి, వారి పోషణ విషయాన్ని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్‌లను పెంచుతున్నట్లు ప్రకటించడంతోపాటు జూలై 1వ తేదీన ఇళ్ల వచ్చి అందజేశారని అన్నారు. గత టీడీపీ పాలనలో చంద్రబాబు పింఛన్‌ను రూ.2వేలకు పెంచగా 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి రూ.3వేలకు పెంచుతున్నట్లు హామీ ఇచ్చి ఐదేళ్లపాటు పెంచకుండా వృద్ధులను మోసం చేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉదయం 6 గంటల నుంచే ఇళ్లవద్దకు వెళ్లి సిబ్బంది పింఛన్‌లు అందజేశారని గొట్టిపాటి తెలిపారు. 90 శాతంపైగా అందించారని తెలిపారు. ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసేందుకు డీఎస్సీని ప్రకటించి ప్రభుత్వం తన చిత్తశుద్ధి నిరూపించుకుందన్నారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో విధ్వంసం, దాడులతో ప్రజలు భయంతో జీవించారని, కూటమి ప్రభుత్వం రాకతో ప్రజలు స్వేచ్ఛగా, ఆనందంగా జీవిస్తున్నారని మంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలు, నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన అందిస్తామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీడీవో మ్యాత్యూబాబు, టీడీపీ నాయకులు చింతల సహదేవుడు, కుక్కపల్లి ఏడుకొండలు, బొప్పూడి నాగేశ్వరరావు, శింగమనేని శ్రీనివాసరావు, గరిమిడి జగన్మోహనరావు, బొప్పూడి వీరయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వరపర్ల సుబ్బారావు, బత్తుల వెంకటరావు, ఈవోఆర్డీ రాంబాబు, కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సత్యవర్ధనరావు, రావుల వెంకయ్య, జక్రయ్య పాల్గొన్నారు.

అద్దంకి, జూలై 1 : పింఛన్‌ల పంపిణీ పండుగలా సాగింది. పెంచిన పింఛన్‌తోపాటు బకాయి కలిపి రూ.7వేలను అందజేయడంతో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లువిరిసింది. పట్టణంలోని అన్ని వార్డులలో పింఛన్‌ల పంపిణీలో సచివాలయాల సిబ్బందితో పాటు కమిషనర్ సత్యనారాయణ, కౌన్సిలర్‌లు, టీడీపీ నేతలు పాల్గొన్నారు. ఎన్టీఆర్‌నగర్‌లో టీడీపీ నేత కోనేటి అనిల్ ఆధ్వర్యంలో పింఛన్‌తోపాటు స్వీటు బాక్సులను అందజేశారు. 5వ వార్డులో సీఎం బాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు.



దేవరపల్లి ఎస్సీ కాలనీలో పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

అద్దంకిటౌన్ : మండలంలో మొత్తం 90. 31శాతం పింఛన్ల పంపిణీ చేసినట్లు ఎంపీడీవో జీవీ సత్యనారాయణ తెలిపారు. ఈ క్రమంలో మండలంలోని ధేనువకొండ పునరావాసకాలనీ అయిన బలరామకృష్ణపురంలో టీడీపీ బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగినేని రామకృష్ణ చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్‌లు అందజేశారు. మండలంలోని చిన్నకొత్తపల్లి పంచాయతీ పరిధిలోని శ్రీనివాసనగర్‌కు చెందిన బైలడుగు అనంతమ్మ పాము కాటుకు గురై ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతుంది. డిజిటల్ అసిస్టెంట్ లక్ష్మి ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు వెళ్ళి అనంతమ్మకు పింఛన్ అందజేశారు.

చంద్రబాబు సాయాన్ని జీవితంలో మర్చిపోలేం



ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. మూడు వేలు ఉన్న దివ్యాంగ పింఛన్‌ను రూ.6వేలకు పెంచారు. ఆయన సాయాన్ని జీవితంలో ఎన్నటికీ మర్చిపోను. వైసీపీ పాలనలో జగన్‌రెడ్డి రూ.1000 పెంచినట్లు హామీ ఇచ్చి ఐదేళ్లకు గాని ఇవ్వలేదు. చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే పింఛన్ ఇచ్చారు. ఇంటికి వచ్చి పింఛన్ ఇవ్వడం ఆనందంగా ఉంది.

బల్లికురవ : టీడీపీ ప్రభుత్వం నూతనంగా పెంచిన పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం సోమవారం గ్రామాలలో పండగలా సాగింది. 21 పంచాయతీలలో 7842 మందికి పింఛన్‌లు అందించాల్సి ఉంది. చంద్రబాబు రూ.3వేల పింఛన్‌ను రూ.4వేలకు పెంచారు. పెండింగ్‌తో కలిపి సోమవారం ఉదయం రూ.7వేలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ ఇవ్వడం, ఒక్కసారిగా పెద్ద మొత్తం రావడంపై పింఛన్‌దారులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధి ఏపీడీ రాజేష్, ఎంపీడీవో హనుమారెడ్డి, తహసీల్దార్ సుభద్ర, ఈవోపీఆర్డీ సుమతిలు పర్యవేక్షించారు.

చెన్నుపల్లిలో చంద్రబాబుకు పాలభిషేకం

ముఖ్యమంత్రి చంద్రబాబు వృద్ధులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.7వేల పింఛన్‌ను సోమవారం పంపిణీ చేయడంపై చెన్నుపల్లి గ్రామ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. వృద్ధులు మాట్లాడుతూ బాబుకు, మంత్రి గొట్టిపాటికి కృతజ్ఞతలు తెలిపారు. హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు గొట్టిపాటి శంకర్, ఆళ్ల చంద్రమౌళి, యాగంటి సింగరయ్య పాల్గొన్నారు.

మేదరమెట్ల : కొరిశపాడు మండలంలో పింఛన్‌ల పంపిణీ 93 శాతం పూర్తయినట్లు ఎంపీడీవో సమతవాణి తెలిపారు. అన్ని గ్రామాల్లో ఉదయం 6 గంటల నుంచి సచివాలయ సిబ్బందితో కలిసి టీడీపీ నాయకులు పంపిణీలో పాల్గొన్నారు. పమిడిపాడులో మండల పార్టీ అధ్యక్షుడు జాగర్లమూడి జయకృష్ణతోపాటు అన్ని గ్రామాల్లో టీడీపీ నాయకులు పంపిణీలో పాల్గొన్నారు.

చేసేది చెప్తాం..చెప్పింది చేస్తాం : ఎమ్మెల్యే కొండయ్య

చీరాల : చేసేది చెప్తాం .. చెప్పిందే చేస్తాం. ఇది టీడీపీ ట్యాగ్ లైన్.. సీఎం చంద్రబాబు ఒక్కరికే అది సాధ్యం. ఆయన సారధ్యంలో మేమంతా అభివృద్ధి, సంక్షేమం రాజ్యంలో ముందుకు సాగుతున్నాం. అందుకు ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. సోమవారం నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాల్లో సూర్యోదయం నుంచి పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొన్నారు. దివ్యాంగులు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు ఇలా అన్ని రకాల పెన్షన్లు పొందుతున్న అర్హులైన లబ్ధిదారుల్లో ఒక్కో ప్రాంతంలో కొందరికి ఎమ్మెల్యే కొండయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కొండయ్య, సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తదిరులను ఆశీర్వదిస్తూ హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ పరిధిలోని వార్డులలో ఆయా ప్రాంతాల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది సమిష్టిగా పాల్గొని పెన్షన్లు పంపిణీని పండుగ వాతావరణంలో నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంకొల్లు : మండలంలో పింఛన్‌ల పంపిణీలో అధికారులతో కలిసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

చినగంజాం : మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలా టీడీపీ కూటమి నాయకులు, అధికారులు సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పొదవీరయ్య, యార్లగడ్డ లక్ష్మీ, రాయని ఆత్మారావు, సందు శ్రీనివాసరావు, టీ.జయరావు, మోటుమర్రి రామసుబ్బారావు, బెల్లంకొండ రమేష్‌బాబు, ఆసోది సుబ్బారెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మండల ప్రత్యేకాధికారి హనుమంతరావు, ఇన్‌చార్జి ఎంపీడీవో ఎస్.వేణుగోపాలకృష్ణమూర్తి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.

సందడిగా పింఛన్‌ల పంపిణీ

పర్చూరు : పింఛన్ల పంపిణీతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. సోమవారం ఉదయం 6గంటలకే అధికారులతో కలసి కూటమి శ్రేణులు లబ్ధిదారుల ఇంటి వద్దకు చేరుకొని పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పర్చూరు మండలం దేవరపల్లి గ్రామంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేతుల మీదుగా తొలి పింఛన్‌ను అందజేశారు. ఏలూరికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో బాపట్ల ఆర్డీవో జి.రవీందర్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ సుబ్బయ్య పాల్గొన్నారు.

యద్దనపూడి, (మార్టూరు) : యద్దనపూడి మండలంలో 14 గ్రామ పంచాయతీ పరిదిలో 9 గ్రామ సచివాలయాలకు చెందిన 80 మంది సచివాలయ ఉద్యోగులు గ్రామాలలో పెన్షన్లు పంపిణీ చేశారు. 85 శాతం మందికి పెన్షన్లను అందచేసినట్లు ఎంపీడీవో శివసుబ్రమణ్యం తెలిపారు. మండల స్పెషల్ ఆఫీసర్ కరుణశ్రీ యద్దనపూడి గ్రామంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మార్టూరు మండలంలో సాయంత్రానికి 93 శాతంపైగా పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో నితిన్, మార్టూరు పంచాయతీ ఈవో శ్రీనివాసరావు తెలిపారు. రామ్‌నగర్‌లో టీడీపీ నాయకులు పెన్షన్లు పంపిణీలో పాల్గొనగా లబ్ధిదారులు సీఎం బాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కామినేని జనార్దన్, షేక్ రజాక్, కమ్మ శివనాగేశ్వరరావు, మందపాటి అంజయ్య, తొండెపు ఆదినారాయణ, కాకోలు వెంకటేశ్వర్లు, రాంబాబు, తిరుమలరావు, శివ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దేవుళ్ల మాదిరిగా వచ్చారు.. చల్లగా ఉండండి

పెన్షన్ సొమ్ము అందుకున్న లబ్ధిదారు

చీరాల : అయ్యా దేవుళ్ల మాదిరిగా వచ్చారు. మంచంలోనే ఉంటున్నాను. వ్యాధితో ఇబ్బంది పడుతున్నాను. చేతిలో చిల్లిగవ్వ కూడా లేదు. ఏం చేద్దామనే ఆలోచనతో దిక్కుతోచక దేవుడిపై భారం వేసి కాపాడు తండ్రీ అని వేడుకుంటున్నాను. ఈ రోజు మీరు పిలవని దేవుళ్ల మాదిరిగా వచ్చి ఆదుకున్నారు. మీ మేలు ఆజన్మాంతం గుర్తుంచుకుంటానని చీరాల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో ఎమ్మెల్యే కొండయ్య ఇతర నాయకులు, అధికారులు ఓ వృద్ధురాలికి పెన్షన్ సొమ్ము ఇచ్చే సందర్భంగా ఆమె అన్న మాటలివి. ఇలా నియోజకవకర్గ పరిధిలో పలు ప్రాంతాల్లో ఎన్టీఆర్ పెన్షన్ సొమ్ము ఒక్కసారిగా రూ.7వేలు పొందడంపై భావోద్వేగానికి లోనై కంటతడి పెట్టినవారు అనేకులున్నారు. మాది బాధ కాదయ్యా ఆనందభాష్పాలని అందరూ స్పందించారు.









చీరాల పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య.. అద్దంకిలో సీఎం బాబు చిత్రపటానికి పాలభిషేకం.. పమిడిపాడులో పింఛన్ అందజేస్తున్న జయకృష్ణ, మార్టూరులో పింఛన్‌లు పంపిణీ చేస్తున్న శ్రేణులు



కాలినడకన తిరుపతికి వెళ్తున్న రేణంగివరం టీడీపీ నేతలు

తిరుమలకు రేణంగివరం టీడీపీ శ్రేణుల పాదయాత్ర

పంగులూరు, జూలై 1 : మండలంలోని రేణంగివరం గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తమ మొక్కు తీర్చుకునేందుకు సోమవారం కాలినడకన తిరుమలకు బయలుదేరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు, ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ విజయం సాధించి మంత్రి పదవి చేపట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామానికి చెందిన టీడీపీ నేత ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50 మంది పురుషులు, మహిళలు వెంకన్న సన్నిధికి పాదయాత్ర ప్రారంభించారు. గ్రామంలోని ప్రధాన ఆలయాలలో పూజలు చేసి నడక మొదలుపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు రావూరి రమేష్, బాలిన రామసుబ్బారావు, గుర్రం ఆదిశేఖర్, చింతల సహదేవుడు, బొప్పూడి నాగేశ్వరరావు, ఎర్రం శ్రీనివాసరెడ్డి, కుక్కపల్లి ఆంజనేయులు, జగన్మోహనరావు, అశోక్, జక్రయ్య, పూర్ణచంద్రరావు, హనుమంతరావు పాల్గొన్నారు.

రామకూరు నుంచి తిరుమలకు

ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రామకూరు గ్రామానికి చెందిన టీడీపీ అభిమానులు కల్లూరి సుబ్బయ్య, కొల్లూరి కిషోర్ తిరుమలకు కాలినడకన మొక్కుతీర్చుకునేందుకు బయలుదేరారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా రావాలని, కాలినడకన కొండకు వస్తామని మొక్కుకున్న సుబ్బయ్య, కిషోర్ సోమవారం తిరుమలకు బయలుదేరారు. టీడీపీ గ్రామ నేత ఎడవల్లి అశోక్, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

అమరావతిపై స్టే తొలగింపునకు ప్రభుత్వం దృష్టి సారించాలి

చీరాల, జూలై 1 : అమరావతిపై సుప్రీంకోర్టులో కొనసాగుతున్న స్టే తొలగింపునకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని టీడీపీ సీనియర్ నాయకుడు, రిటైర్డ్ ఇంజనీరు నక్కల రమణారావు సోమవారం ప్రభుత్వాన్ని కోరారు. అందుకు సంబంధించి పూర్తి వివరాలను విశదీకరించారు.

ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు



ప్రసాద్ దంపతులను సత్కరిస్తున్న తహసీల్దార్

పేరాల(చీరాలటౌన్), జూలై 1 : మానవాళికి ఉపాధ్యాయులు మార్గదర్శకులని తహసీల్దార్ నాసరయ్య అన్నారు. పేరాల ఏఆర్ఎం ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్న పావళ్ల శివ వరప్రసాద్ ఉద్యోగ విరమణ పొందారు. ఈసందర్భంగా సోమవారం పాఠశాల ప్రాంగణంలో జరిగిన సన్మాన సభలో ముఖ్యఅతిథిగా తహసీల్దార్ పాల్గొని పావళ్ల దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్ఈవోలు సుబ్రహ్మణ్యేశ్వరరావు, సుధారాణి, ప్రధానోపాధ్యాయులు సాల్మన్, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, గాంధీ, పవని భానుచంద్రమూర్తి, చంద్ర శేఖర్, సుశీల, కృష్ణమోహన్, కుమార్, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా రంగాల్లో స్థిర పడాలి



మాట్లాడుతున్న రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడు వీరయ్య

చినగంజాం, జూలై 1 : విద్యార్థులు బాగా చదివి సేవ చేసే రంగాలలో స్థిర పడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.మల్లారెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని మున్నంవారిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషులను బతికించే దైవ శక్తులుగా వైద్యులు ప్రజలకు సేవలందిస్తున్నారని హెచ్ఎం అన్నారు. పాఠశాలలో ఐదవ తరగతి చదవుతున్న విద్యార్థిని గునిమిని హర్షిణి వైద్యురాలి వేషధారణలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వైద్య పరీక్షలు నిర్వహించి, పలు సూచనలు అందజేశారు. వైద్యురాలిగా వైద్య పరీక్షలు నిర్వహించిన విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.నాగమల్లేశ్వరరావు, ఎస్.చంద్రశేఖర్, పీ హిమవంతేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే

అద్దంకిటౌన్, జూలై 1: వాసవీ క్లబ్, వాసవీ వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్ డే, చార్టర్డ్ అకౌంటెంట్స్ డే సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చార్టర్డ్ అకౌంటెంట్ కోటా శ్రీనివాసకుమార్‌ను, డాక్టర్ గొట్టిపాటి సత్యనారాయణ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వాసవి క్లబ్ సభ్యుడు తమ్మన శ్రీనివాసరావు పుట్టినరోజు, పెళ్లిరోజు సందర్భంగా శింగరకొండలోని శ్రీరామ స్థూపం వద్ద మొక్కలు నాటారు. అలాగే వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ వెంకట ఆదినారాయణ, పెద్ద ఆంజనేయులు, ఉమఅన్నపూర్ణ, వనితా క్లబ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి, అంజలి పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

అద్దంకిటౌన్, జూలై 1: రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ, అద్దంకి 2024-25 నూతన కార్యవర్గం ఎన్నిక సోమవారం స్థానిక క్రాంతి నర్సింగ్ హోం ఆవరణంలో రోటరీ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ చదలవాడ ఫణీంద్రబాబు సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడుగా చప్పిడి వీరయ్య, కార్యదర్శిగా చుండూరి మురళీసుధాకరరావు, కోశాధికారిగా మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్‌గా షేక్ మహమ్మద్ రఫిని ఎన్నుకున్నారు. దాతలు, సభ్యుల సహకారంతో రోటరీ సేవలను అధికంగా చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు మాజీ అధ్యక్షుడు చిన్న మురళీకృష్ణ, డాక్టర్ దేవపాలన, సందిరెడ్డి శ్రీనివాసరావు, ఊటుకూరి రామకోటేశ్వరరావు, శ్రీరామచంద్రమూర్తి, దివాకర్‌దత్తు, శ్రీలక్ష్మి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ ఫణీంద్రబాబు దంపతులను రోటరీ క్లబ్ సభ్యులు సత్కరించారు.

వెంకయ్య ఆశ్రమంలో అన్నదానం

మార్టూరు, జూలై 1 : దేశం కోసం ప్రాణాలను అర్పించిన వీరసైనికుడు పుట్టా సుబ్బారావు జయంతి సందర్భంగా సోమవారం మార్టూరు లో అతని కుటుంబసభ్యులు వెంకయ్య ఆశ్రమంలో పేదలకు, వృద్ధులకు అన్నదానం చేశారు. మొదట సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశా రు. కార్యక్రమంలో సుబ్బారావు, శివ, అయ్యప్పస్వామి, రమేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అనిల్‌రావిపూడి పూజలు

యద్దనపూడి, (మార్టూరు) జూలై 1 : యద్దనపూడి మండలం చిలుకూరివారిపాలెంలో సినీ దర్శకులు అనిల్ రావిపూడి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. వెంకటేష్‌తో కొత్త సినిమాకు రాసిని స్క్రిప్టుతో తన స్వగ్రామమైన చిలుకూరివారిపాలెంలో స్క్రిప్టుతో దేవాలయంలో పూజలు చేశారు.



పార్వతమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి గొట్టిపాటి

నూజెళ్లపల్లి గ్రామ సర్పంచ్ మృతి

కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి

పంగులూరు, జూలై 1 : మండలంలోని నూజెళ్లపల్లి గ్రామ సర్పంచ్ మద్దినేని పార్వతమ్మ (70) అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆదివారం అస్వస్థతకు గురైన సర్పంచ్ పార్వతమ్మను చికిత్స నిమిత్తం ఒంగోలులోని కిమ్స్ వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతూ పార్వతమ్మ గుండెపోటుతో మరణించగా, పార్వతమ్మ మృతదేహానికి సోమవారం అంత్యక్రియలు జరిగాయి.

అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన సర్పంచ్ మద్దినేని పార్వతమ్మ కుటుంబ సభ్యులను విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం పరామర్శించారు. పార్వతమ్మ మృతికి కారణాలను తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి పారవతమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు మద్దినేని చైతన్య, గుర్రం ఆదిశేఖర్, గొట్టిపాటి కాజా, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

మంచినీటి చెరువులను బాగు చేయాలి

ఇంకొల్లు, జూలై 1 : మంచి నీటి చెరువులను బాగు చేయాలని గ్రామ సభలో గగ్గోలు పెట్టారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రామ సభల్లో ప్రజల సమస్యలు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పరిష్కారం జరగలేదనో.. అధికారులకు ఒకే సమస్య ఎన్నిసార్లు చెప్పినా వారి నిర్లక్ష్య వైఖరితో ఉన్నారనో...తూతూమంత్రంగా పేరుకు జరిగే ఈ గ్రామసభలకు వెళ్లినా ప్రయోజనం లేదనో కానీ ఇంకొల్లు పంచాయతీలో సోమవారం జరిగిన గ్రామసభకు ప్రజల స్పందన కరువైంది. పట్టుమని పది మంది కూడా కనిపించలేదు. అలాగని గ్రామంలో సమస్యలు లేవనుకోవడానికి లేదు. నాలుగైదు నెలలుగా శివాలయం బజారులో చిన్నపాటి వర్షం కురిసినప్పుడు మురుగు నీరు, వర్షపు నీరు ఏకమై రోడ్డు మీద ప్రవహిస్తూ ఇబ్బందిపడుతున్నామని అధికారులకు చెప్పినా సమస్య పరిష్కారం కాలేదు. సభకు వచ్చిన ఐదారుగురు చెరువులు బాగు చేయాలని, డ్రైనేజీ వ్యవస్థ బాగులేక ఎక్కడ మురుగునీరు అక్కడే రోడ్లపై పడుతోందని అధికారుల ఎదుట మొరపెట్టుకున్నారు. చాలాకాలంగా ఈ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం జరగలేదని వాపోయారు. ఇంకొల్లు పంచాయతీ పరిధిలోని ఇంకొల్లు, హనుమోజీపాలెం గ్రామాలలో ఉన్న మంచినీటి చెరువులను బాగు చేసి రక్షిత మంచినీటిని అందించాలని గ్రామస్థులు అధికారుల ఎదుట మొరపెట్టుకున్నారు. నాగులచెరువుకు తమ ట్రాక్టర్‌తో నీళ్లు పెడితే రెండేళ్లు గడిచినా బిల్లు ఇవ్వలేదని ఓ బాధితుడు ఆవేదన వ్యక్తపరిచాడు. ఇంకొల్లు నాగులచెరువు వ్యర్థాలతో నిండి నీరు కలుషితమవుతున్నాయని చెరువు బాగుచేయాలని ఈఓకు వినతిపత్రం అందజేసారు. ఈ గ్రామసభలో సెక్రటరీ కోటినాగయ్య, సర్పంచ్ ఏజర్ల ప్రసన్న, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

నర్సరీని ప్రారంభించిన మంత్రి

పంగులూరు, జూలై 1 : మండలంలోని భగవాన్‌రాజుపాలెం గ్రామ రైతు కట్టింపూడి కోటేశ్వరరావు ఏర్పాటు చేసిన నర్సరీ ఫామ్స్‌ను విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం ప్రారంభించారు. నర్సరీ ద్వారా మెరుగైన ఉత్పత్తులను రైతాంగానికి అందించాలని గొట్టిపాటి నర్సరీ యాజమాన్యానికి సూచించారు. కార్యక్రమంలో నేతలు నార్నె సుబ్బారావు, చింతల సహదేవుడు, బొప్పూడి నాగేశ్వరరావు, ఏడుకొండలు, నార్నె శ్రీనివాసరావు పలువురు స్థానిక నేతలు, రైతులు పాల్గొన్నారు.

డయేరియాపై అప్రమత్తంగా ఉండాలి

అద్దంకిటౌన్, జూలై 1 : డయేరియాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ దానిని అరికట్టడానికి జాగ్రత్తలు, అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారులు అన్నారు. సోమవారం అద్దంకి పట్టణం లో మోదేపల్లి పీహెచ్‌సీ, పట్టణంలోని గాజులపాలెం, కాకానిపాలెం యూపీహెచ్‌సీల ఆధ్వర్యంలో డయేరియా వ్యాధి నిర్మూలన కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ మనోజ్, డాక్టర్ జయసింహా, డాక్టర్ శ్రీ హర్ష, డాక్టర్ మాధురి పాల్గొని జూలై 1వ తేదీ నుంచి ఆగస్టు 31 వరకు ఆశాలు, ఏఎన్ఎంలు ఇం టింటి ప్రచార కార్యక్రమం నిర్వహించడం, 0-5 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఈవో నాగేశ్వరరావు, సూపర్‌వైజర్లు సత్తర్, వెంకాయమ్మ, సబిత, జానీ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

పరిశుభ్రతతో రోగాలు దూరం

చీరాలటౌన్ : తినే ఆహారం నుంచి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన రోగాలు దరిచేరవని మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి పేర్కొన్నారు. డెంగ్యూ వ్యతిరేఖ మాసోత్సవం డయేరియా నియంత్రణలో భాగంగా మునిసిపల్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డా.యాకోబు, డా.శిరీష, డా.మనీష్‌నంద, చింతా శేషబాబు, మునిసిపల్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

చినగంజాం : ప్రజలు డయేరియాపట్ల అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ రాయని ఆత్మారావు అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో అతిసార వ్యాధి నిర్మూలన కార్యక్రమంపై సోమవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకె ట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి పీ.సాయి శ్రీచరణ్, పీహెచ్ఎన్. బేబి, హెచ్‌వీ ఉల్దారాణి, శ్యాంసుందరబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆయాలు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

మృతుడిది తాడేపల్లిగూడెం



చీరాలటౌన్, జూలై 1 : ఆర్థిక సమస్యలతో తాడేపల్లి గూడెంకు చెందిన ప్రైవేటు ఉద్యోగి బలవన్మరణం చెందారు. ఈ ఘటన సోమవారం చీరాల పట్టణంలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే తాడేపల్లి గూడెంకు చెందిన కోరాడ అయ్యప్ప కుమార్(40) ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో ఉద్యోగి. ఇతను వారం కిందట భార్య జ్యోతి బాబుతో చీరాలకు ఉద్యోగం నిమి త్తం వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని ఓ లాడ్జిలో మధ్యా హ్నం రూము అద్దెకు తీసుకున్నారు. రాత్రయిన గది తెరవకపోవడం, భోజనం విషయమై లాడ్జి నిర్వాహకులు తలుపు తెరిచి చూశారు. అప్పటికే కుమార్ రెండు చేతుల నరాలను బ్లేడుతో కోసుకుని రక్తపు మడుగులో విగతజీవిగా ఉన్నారు. దీంతో నిర్వాహకులు వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై వేమన సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. భార్య జ్యోతి భర్తను చేసి బోరున విలపించింది. ఆర్థిక సమస్యలే కారణమంటూ పోలీసులు భావిస్తున్నారు.

రెండు ఆటోలు ఢీ.. డ్రైవర్లకు గాయాలు

బల్లికురవ, జూలై 1 : మల్లాయపాలెం బస్టాప్ సమీపంలో సోమవారం రాత్రి ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్లకు తీవ్రగాయాలయ్యాయి. ప్రమాదవార్త తెలిసిన వెంటనే పోలీసు లు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన ఇద్దరినీ చిలకలూరిపేటకు తరలిం చారు. ఒక డ్రైవర్ గణేష్‌గా గుర్తించగా, మరో డ్రైవర్ వివరాలు తెలియలేదు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు

పర్చూరు, జూలై 1 : కౌలు సాగు చేస్తున్న రైతులందరికీ గుర్తింపు కార్డులను అందించేలా చర్యలు చేపడుతుందని ఏవో ఎస్.రామమోహన్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు.

ఎంపీడీవో మృతి



చినగంజాం, జూలై 1 : చినగంజాం ఎంపీడీవో యాటీ వరప్రసాద్ వైద్యశాలలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. గత నెల 27వ తేదీ రాత్రి 9గంటలకు బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై విజయవాడలోని ఆంధ్ర హార్ట్ అండ్ బ్రెయిన్ సెంటర్ వైద్యశాలలో చేరి, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో ఎస్.వేణుగోపాలకృష్ణమూర్తి తెలిపారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో పల్నాడు జిల్లా మాచవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ చినగంజాంకు బదిలీపై వచ్చారు. ఫిబ్రవరి 1, 2024 నుంచి చినగంజాం ఎంపీడీవో పనిచేస్తున్నారు. ఆయన మృతితో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మృతిపట్ల ఎమ్మెల్యే సాంబశివరావు సంతాపం తెలిపారు.

మున్సిపల్ కాంట్రాక్టర్ రంగారావు మృతి



అద్దంకి, జూలై 1 : మున్సిపల్, ఆర్అండ్‌బీ కాంట్రాక్టర్ నాదెండ్ల రంగారావు(74) సోమవారం రాత్రి పట్టణంలోని కాకానిపాలెంలో మృతి చెందారు. రంగారావు నాలుగు దశాబ్దాలుగా అద్దంకిలో కాంట్రాక్టర్‌గా స్థిరపడ్డారు. గత కొంత కాలంగా రంగారావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. రంగారావుకు ఇద్దరు కుమారులు సుబ్బారావు, రవి ఉన్నారు. సుబ్బారావు ప్రస్తుతం మున్సిపల్ కాంట్రాక్టర్‌గా ఉన్నారు. మరో కుమారుడు రవి ఓ చానల్ రిపోర్టర్‌గా పనిచేస్తున్నారు. రంగారావు మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.

రాతి ముఖమండప నిర్మాణానికి రూ.లక్ష విరాళం

అద్దంకి, జూలై 1 : శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో రాతి ముఖ మండపం నిర్మాణానికి పట్టణానికి చెందిన ఆలపాటి లక్ష్మీనారాయణ విరాళంగా రూ.1,01,116 చెక్కును సోమవారం ఈవో సుభద్రకు అందజేశారు.